Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, సెప్టెంబరు 16, 2025



## కొరియా వార్నింగ్.. దిగొచ్చిన ట్రంప్



హైదరాబాద్, సెప్టెంబర్ 15, (వాయిస్ టుడే) : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వలస విధానంలో అనూహ్యమైన మార్పు కనబరిచారు. అక్రమ వలసల విషయంలో మొదటి నుంచి ఉక్కుపాదం మోపుతున్న ఆయన, ఇప్పుడు అమెరికా పరిశ్రమల అభివృద్ధికి విదేశీ కార్మికుల అవసరం ఉందని బహిరంగంగా ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి

(మిగతా 2వ పేజీలో)



## విబేధాలు సహజం


### తెలంగాణలో శాంతి భద్రతలు లేవన్న కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 16, (వాయిస్ టుడే)

ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రంగా ధ్వజమెత్తారు.వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని

(మిగతా 2వ పేజీలో)


# ఆరోగ్య శ్రీ ఆస్పత్రుల బంద్




హైదరాబాద్, సెప్టెంబర్ 15, (వాయిస్ టుడే)

తెలంగాణ ప్రభుత్వాన్ని సమస్యలు చుట్టుముడుతున్నాయి. బిల్లుల బకాయిలు పేరుకుపోతూండటంతో అందరూ.. తమ సేవల్ని నిలిపివేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రైవేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ వంటి ఉన్నత విద్యా సంస్థలు నిరవధిక బంద్ ప్రారంభించాయి. అదే సమయంలో, ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేట్ ఆస్పత్రులు తమకూ బకాయిలు పెరిగిపోయాయని తాము కూడా సేవల్ని నిలిపివేస్తామని ప్రకటించారు. తెలంగాణలోని ప్రైవేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, నర్సింగ్ కాలేజీలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 8,000 కోట్లు వరకూ పెడింగ్ ఉన్నాయి. వీటిని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కాలేజీలు నిరవధిక బంద్ పాటిస్తున్నాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్స్ , ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల ఫెడరేషన్ ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయకపోవడం, స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడం వల్ల కాలేజీలు జీతాలు, ఇతర ఖర్చులు చెల్లించలేకపోతున్నాయి. తెలంగాణ వ్యాప్తం 12 లక్షల మంది విద్యార్థులు క్లాసులు జరగకపోవడం వల్ల కష్టాలు ఎదుర్కొంటున్నారు. కొ చర్చలు జరిగినా ఫలితం లేకపోవడంతో యాజమాన్యాలు బంద్‌కు వెళ్లాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమస్యలపై మంత్రులతో సీఎం రేవంత్ చర్చలు జరిపారు. కాలేజీలకో ఎంతో కొంత నిధులు సర్దుబాటు చేస్తేనే వారు కాలేజీలు మళ్లీ ప్రారంభించే

(మిగతా 2వ పేజీలో)




## కలెక్టర్లు.. సరిగ్గా పనిచేస్తే ఉంటారు

### ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని బాబు సూచన

విజయవాడ, సెప్టెంబర్ 15, (వాయిస్ టుడే)

కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత

(మిగతా 2వ పేజీలో)




## నవంబర్‌లో లోకల్ బాడీ ఎన్నికలు

హైదరాబాద్, సెప్టెంబర్ 15, (వాయిస్ టుడే)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని అందరూ భావిస్తున్నారు. భారత ఎన్నికల సంఘం బీహార్ రాష్ట్ర ఎన్నికలతో పాటు అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ ప్రారంభంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను షెడ్యూల్ చేస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. దీంతో నవంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందిగ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించడానికి గతంలో నిర్ణయించిన సెప్టెంబర్ 30 గడువును పొడిగించాలని కోరుతూ ప్రభుత్వం వచ్చే వారం హైకోర్టును ఆశ్రయించడానికి ప్రయత్నాలు చేస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల మీద కూడా క్లారిటీ రావాల్సి ఉంది.ఈ అంశంపై ఇటీవల అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం కోసం వేచి ఉన్నాయి. కోటా అంశంపై స్పష్టత వచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం కష్టమే. సెప్టెంబర్ చివరి నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని జూన్‌లో ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అయితే సెప్టెంబర్ నెల దాదాపు సగం వరకు వచ్చింది. దీంతో ప్రభుత్వం అధికారికంగా మరింత సమయం కోరాలని నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో జాప్యం అనివార్యమన్నట్టుగా చెప్పారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ కోటాను అమలు చేయడానికి కాంగ్రెస్ దృఢంగా కట్టుబడి ఉందని మరోసారి చెప్పారు. రిజర్వేషన్ల సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం ఎన్నికలను కొనసాగించదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకత్వం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రాధాన్యత ఇస్తోందని పార్టీ అంతర్గత వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ ప్రారంభంలో భారత ఎన్నికల సంఘం

(మిగతా 2వ పేజీలో)

# కరీంనగర్‌లో పాస్ పోర్ట్ కేంద్రం అప్‌గ్రేడ్

ఇకపై ప్రతిరోజు 500 స్లాట్లకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటా

నూతన భవనంలో సేవలను ప్రారంభం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ

హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



పాస్ పోర్ట్ కార్యాలవానికి రాష్ట్ర ప్రభుత్వ స్థలం ఇస్తే పర్మినెంట్ భవనం నిర్మిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో పాస్ పోర్టు ఆఫీస్ అప్గ్రేడ్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాస్ పోర్ట్ ఆఫీసర్ జొన్నలగడ్డ స్నేహిజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఒకప్పుడు పాస్ పోర్ట్ పొందాలంటే నెలల సమయం పట్టేది. బ్రోకర్లకు పెసలు ఇవ్వాల్సి వచ్చేది ఇప్పుడు ఆ సమస్య లేదు.తెలంగాణలో 5 పాస్ పోర్టు సేవా కేంద్రాలుంటే అందులో కరీంనగర్ ఉంది.మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ వల్ల 2014లో ఈ కరీంనగర్ పాస్ పోర్టు సేవా కేంద్రం నుండి సేవలు

(మిగతా 2వ పేజీలో)



## నేపాల్... అంతా స్వయం కృతాపరాధమే

ఖాట్మాండు, సెప్టెంబర్ 15, (వాయిస్ టుడే)

నేపాల్.. ప్రపంచంలో ఏకైక హిందూ దేశం. రాచరికం నుంచి ప్రజామ్యంగా పరిణామం చెందినా ఇప్పటికీ అక్కడ సుస్థిర ప్రభుత్వం లేదు. కేవలం 3.5 కోట్ల జనాభాకు సుస్థిర పాలన అందించడంలో అక్కడి నేతలు విఫలమవుతున్నారు. కేవలం

(మిగతా 2వ పేజీలో)



# సునీతమ్మకే టిక్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 15, (వాయిస్ టుడే)

త్వరలోనే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాబోతుంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.అసెంబ్లీ ఎన్నికలో ఇక్కడ్నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ గెలిచారు. అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందటంతో ఇక్కడ ఉపఎన్నిక రానుంది. దీంతో ఈ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవటం బీఆర్ఎస్ సవాల్ అనే చెప్పొచ్చు. గతంలో కంటోన్మెంట్ లో కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే మృతి చెందటంతో ఉపఎన్నిక జరిగింది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు. అయితే ఇక్కడ మాత్రం...అలా జరగకుండా పక్కాగా అడుగులు వేసే పనిలో పడింది బీఆర్ఎస్ నాయకత్వం.ఈ ఉపఎన్నిక కోసం ఎవర్నీ అభ్యర్థిగా నిలపాలనే విషయంపై బీఆర్ఎస్ బాగానే కసరత్తు చేసింది. పార్టీకి చెందిన పీజేఆర్ కుమారుడైన విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రావుల శ్రీధర్ రెడ్డి పేర్లను పరిశీలించింది. అంతేకాకుండా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పేరును కూడా పరిశీలించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇవన్నీ కాకుండా...మాగంటి గోపినాథ్ భార్య సునీతకే టికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది.తాజాగా తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్... మాగంటి గోపినాథ్ సతీమణి సునీతకు అండగా పార్టీ ఉంటుందన్నారు. ఆపదలో ఉన్నప్పుడు గోపీనాథ్ కుటుంబం నియోజకవర్గ ప్రజలను ఆదుకున్నదని... ఇప్పుడు ఆపదలో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందంటూ చెప్పుకొచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలతో దాదాపుగా ఆమెకే టికెట్ ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా త్వరలోనే పేరును ప్రకటించే అవకాశం ఉంది.ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కిన సంగతి తెలిసిందే.మరోవైపు ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో 3,92,669 మంది

(మిగతా 2వ పేజీలో)



## ఆర్ఆర్ఆర్ కోసం అలైన్ మెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిన మారుస్తోంది

::: మాజీ మంత్రి హరీశ్ రావు

# కలెక్టర్లు.. సరిగ్గా పనిచేస్తే ఉంటారు



కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు. అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. దీపం-2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

### డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, వారసత్వ ఆస్తులను సైతం కబ్జా చేసే దుస్థితి తలెత్తిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ చేరేలా నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాలని, మానవ వనరుల నైపుణ్యం పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, కాలుష్యరహిత పర్యావరణం, ఐటీ సేవల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పాస్ పోర్ట్ కేంద్రం అప్‌గ్రేడ్

ప్రారంభమైనయ్. ఈ ప్రాంత ప్రజల పెరుగుతున్న ఆకాంక్షలను తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని 2022లో దీన్ని పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రంగా అభివృద్ధి చేసుకున్నం. నిన్నటి వరకు ఉన్న భవనంలో కొన్ని ఇబ్బందులుండేవి. పరిమితమైన సౌకర్యాలు మాత్రమే ఉండేవి. పాస్ పోర్టు సేవలకోసం వచ్చే ప్రజలు కొంత ఇబ్బందిగా ఫీలయ్యేవారు. వీటిని ద్రుష్టిలో ఉంచుకుని ఇప్పుడు 7 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఫార్చ్యూన్ మాల్‌లో పాస్ పోర్టు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇకపై ప్రజలకు, ఇక్కడి స్టాఫ్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. పాస్‌పోర్ట్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే అవకాశం ఏర్పడింది. ఎందుకంటే ఈ కొత్త భవనంలో విస్తారమైన వెయిటింగ్ హాలు ఉంది. చిన్నపిల్లల సంరక్షణ గది, పార్కింగ్ సౌకర్యం, వీల్‌చైర్ వంటి అనేక సౌకర్యాలున్నాయి. ప్రతి వర్గానికి గౌరవప్రదంగా, సులభంగా సేవలు అందుబాటులోకి వస్తాయి. కరీంనగర్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఇప్పటికే ప్రతిరోజు సగటున 230 శ్లాట్లను నిర్వహిస్తోంది. ఈ సంఖ్యను 500 కు పెంచేలా చర్యలు తీసుకుంటాం. ఈ కొత్త భవనం ద్వారా మరింత సామర్థ్యంతో పని చేసి, విద్య, ఉపాధి, వ్యాపారం లేదా వ్యక్తిగత కారణాల కోసం విదేశాలకు వెళ్లదలచిన యువతకు, వృత్తి, వ్యాపారుల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించే అవకాశం ఏర్పడింది. కరీంనగర్ మధ్యలో ఉండటం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలకు ఇక్కడికి చేరుకోవడం సులభం అవుతుంది. తద్వారా భవిష్యత్తులో పాస్‌పోర్ట్ సేవల ప్రధాన కేంద్రంగా కరీంనగర్ మారే అవకాశాలున్నాయి. అందుకు అనుగుణంగా స్లాట్లను పెంచేలా చర్యలు తీసుకుంటా. రాష్ట్ర ప్రభుత్వం స్థలమిస్తే పర్మినెంట్ బిల్డింగ్ కట్టించేలా చర్యలు తీసుకుంటా. ఈరోజు ఈ భవనంలో ఇంత త్వరగా మార్చుకోగలిగామంటే అందుకు ప్రధాన కారణం తెలంగాణ రీజనల్ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ. 8 నెలల గర్భవతిగా ఉంటూ కూడా కష్టపడి పనిచేస్తూ అందరినీ కో ఆర్డినేట్ చేయడంవల్లే ఇయాళ ఈ నూతన భవనంలో పాస్ పోర్టు సేవలను ప్రారంభించుకో గలుగుతున్నాం. ఆమె అనేక సంస్కరణలు చేపట్టారు. ఒకప్పుడు పాస్ పోర్టు రావాలంటే నెలల తరబడి సమయం పట్టేది. తత్కాల్ కింద కూడా చాలా రోజులు పట్టేది. కానీ ఇప్పుడు తత్కాల్ కింద అప్లయ్ చేసుకుంటే 1, 2 రోజుల్లోనే పాస్ పోర్టు వస్తోంది. జనరల్ గా అప్లయ్ చేసుకుంటే 10 రోజుల్లోపే పాస్ పోర్ట్ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. డిజిటలైజేషన్ చేసి ఈ పాస్ పోర్టు జారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ పోలీస్




విభాగంతో సమన్వయం చేసుకుంటూ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంలోనూ స్నేహజ ముందున్నారు. ఫలితంగా పాస్ పోర్టుల జారీలో హైదరాబాద్ టాప్ 5లో నిలిపారు. ప్రజల్లో నమ్మకం పెంచగలిగారు. గత ఏడాది (2024) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 9.02 లక్షలకుపైగా దరఖాస్తులను (పాస్‌పోర్ట్ జారీ, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు మరియు ఇతర సేవలు) విజయవంతంగా పూర్తి చేయగలగడం గొప్ప విషయం. ఈ విషయంలో పాస్ పోర్ట్ సిబ్బంది అందిస్తున్న సేవలు, ముఖ్యంగా స్నేహజ చేస్తున్న క్రుషి చాలా ఉంది. పాస్ పోర్టు సేవలను దేశ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రియతమ ప్రధాని మోదీ నాయకత్వలో గత 11 ఏళ్లలో అనేక సంస్కరణలు చేపట్టారు. 2014 నాటికి దేశవ్యాప్తంగా 110 పాస్ పోర్ట్ సేవా కేంద్రాలుంటే నేడు ఆ సంఖ్య 550కి పైగా పెరిగాయి. ఈ నూతన భవనం ద్వారా అందించే పాస్ పోర్టు సేవలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున ప్రయోజనం పొందాలని కోరుకుంటున్నా. స్థానిక ఎంపీగా ప్రజల కోసం మరిన్ని సేవలందించేందు సిద్దంగా ఉన్నా. అందరం కలిసి కరీంనగర్ జిల్లాను అభివృద్ధి, అవకాశాలకు కేంద్రంగా మారుద్దాం అన్నారు.

# నేపాల్... అంతా స్వయం కృతాపరాధమే

వ్యక్తిగత ప్రయోజనాల కోసమే అధికారాన్ని వాడుకుంటున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇక వీరి పిల్లలు వేసే వేషాలు మామూలుగా ఉండడం లేదు. తమ తల్లిదండ్రుల సంపాదించిన సొమ్ముతో విదేశాల్లో విలాసాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా చెలరేగిగన ఆందోళనలు ఆ దేశ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని రాస్తున్నాయి. జనరేషన్ జెడ్ (జెన్ జెడ్) నేతృత్వంలో మొదలైన ఈ పోరాటం, అవినీతి, ఆర్థిక అసమానతలపై దృష్టి సారించడంతో ప్రభుత్వాన్ని కూల్చివేసింది. సోషల్ మీడియా నిషేధం ఈ తిరుగుబాటుకు ఊపందుకునేలా చేసింది, ఫలితంగా ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. ఈ సంఘటనలు యువత ఆగ్రహాన్ని, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, సామాజిక మార్పు అవసరాన్ని సూచిస్తున్నాయి. నేపాల్‌లో యువత నిరుద్యోగం ఒక ప్రధాన సమస్యగా మారింది. 15%-%24 సంవత్సరాల దాటిన యువతలో 20.8% మంది నిరుద్యోగులుగా ఉన్నారు, ఇది వారిని విదేశాలకు వలసలు వెళ్లేలా చేస్తోంది. దేశంలో చేరుకున్న వార్షిక ఆదాయం సగటున 1,400 డాలర్లు మాత్రమే, 20% ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాజకీయ నేతల కుటుంబాలు విలాసవంతమైన జీవితాలు గడపడం యువతలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదికల ప్రకారం, నేపాల్ ఆసియాలో అవినీతి ఎక్కువగా ఉన్న దేశాల్లో ఒకటి. ఈ అసమానతలు యువతను రోధాలకు దూరం చేసి, పొలిటికల్ 'నెపో కిడ్స్' (నెపోటిజం పిల్లలు)పై దృష్టి పెట్టేలా మార్చాయి. గత వారాల్లో, సోషల్ మీడియాలో 'నెపో కిడ్స్' ట్రెండ్ వైరల్ అయింది. ఇది రాజకీయ నేతల పిల్లల విలాస జీవనశైలిని టార్గెట్ చేసింది. మాజీ మంత్రి కుమార్తె శ్రింఖల ఖతీవాడ, మాజీ ప్రధాని కోడలు శివానా శ్రేష్ఠ, ప్రచండ మనవరాలు స్మితా దహాల్ వంటి వారి ఖరీదైన దుస్తులు, విదేశీ పర్యాటనలు, లగ్జరీ వస్తువులు ఎక్స్‌పోజ్ అయ్యాయి. #NepoBabiesNepal హ్యాష్‌ట్యాగ్ మిలియన్ల వ్యూస్ సాధించింది, ఇది యువత ఆగ్రహాన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు మార్చింది. ఈ క్యాంపెయిన్ టిక్‌టాక్, ఇన్‌స్టాగామ్, ఎక్స్ వంటి సైట్లలో వ్యాపించి, సామాన్య ప్రజల బాధలతో పోల్చి సెటైర్‌లు, వీడియోలు సృష్టించింది. దీని పరిణామంగా, కొందరు తమ అకౌంట్లు మూసివేశారు, మరికొందరు ఆన్‌లైన్ యాక్టివిటీ ఆపేశారు. మీడియా నిషేధం (26 ప్లాట్‌ఫారమ్‌లపై) ఈ ట్రెండ్‌ను అడ్డుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యగా కనిపించింది. కానీ ఇది యువతను రోధాలకు దారి తీసింది. సెప్టెంబర్ 8న కాఠ్మండూలో మొదలైన నిరసనలు పార్లమెంట్ భవనంపై దాడులు, మంత్రుల ఇళ్లపై దాడులుగా మారాయి. పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బులెట్లు, లైవ్ ఫైరింగ్ ఉపయోగించడంతో 19%-%31 మంది మరణించారు, వేలాది మంది గాయపడ్డారు. ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించి, కర్ఫ్యూ విధించింది, ఇది హింసను మరింత పెంచింది. ఈ ఘటనలు యువత ఆందోళనలను అవినీతి వ్యతిరేక పోరాటంగా మాత్రమే కాకుండా, ప్రభుత్వ దమనపరమైన విధానాలపై తిరుగుబాటుగా మార్చాయి. హింసాత్మక ఆందోళనలు ప్రధాని కేపీ శర్మ ఓలీని రాజీనామా చేయించాయి. ఇది దశాబ్దాల్లో అరుదైన మార్పును తీసుకొచ్చింది. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ మధ్యవర్తిత్వం చేస్తూ, యువత నేతలతో చర్చలు జరుపుతున్నారు. సైన్యం పహారా విధించి, రాజ్యాంగపరమైన పరిష్కారాలు కోరుతోంది. యువత డిమాండ్లు: అవినీతి విచారణలు, రాజ్యాంగ మార్పులు, మరణించినవారి కుటుంబాలకు సహాయం, ఆస్తులపై దర్యాప్తు. మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కార్కి ఇంటరిమ్ పీఎంగా ఎంపిక అయినట్లు ట్రెండింగ్, ఇది యువత ఆశలకు కొత్త ఆకారాన్ని ఇస్తోంది.

# కొరియా వార్నింగ్..

# దిగొచ్చిన ట్రంప్

గురిచేసింది. సరైన వీసా ప్రక్రియలను అనుసరించి, అవసరమైన విదేశీ నిపుణులను నియమించుకోవాలని కంపెనీలకు ఆయన సూచించారు. దక్షిణ కొరియా నుంచి ఎదురైన ఓ తీవ్ర హెచ్చరిక నేపథ్యంలో ట్రంప్ ఈ మేరకు తన వైఖరిని మార్చుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇటీవల అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో ఉన్న ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ ప్లాంట్‌పై హోంల్యాండ్ సెక్యూరిటీ అధికారులు దాడులు నిర్వహించారు. ఆ ప్లాంట్‌లో పలువురు అక్రమంగా పనిచేస్తున్నారన్న సమాచారంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. ఈ దాడుల్లో భాగంగా మొత్తం 475 మంది అక్రమ వలసదారులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో అత్యధికులు దక్షిణ కొరియాకు చెందినవారే కావడంతో ఈ విషయం రెండు దేశాల మధ్య తీవ్ర దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఘటనపై దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ తీవ్రంగా స్పందించారు. అమెరికాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, తమ దేశానికి చెందిన కంపెనీలు అక్కడ పెట్టుబడులు పెట్టే విషయంలో పునరాలోచించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ హెచ్చరిక అమెరికా పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. దక్షిణ కొరియా నుంచి పెట్టుబడులు తగ్గిపోతే అది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే డొనాల్డ్ ట్రంప్ ఎక్స్ వేదికగా ఒక కీలక పోస్ట్ చేశారు. "అమెరికాలోని సంక్లిష్టమైన పరిశ్రమలు రాణించాలంటే విదేశీ కార్మికుల సేవలు అవసరం. అవసరమైతే, చట్టబద్ధమైన వీసా ప్రక్రియలను అనుసరించి వారిని నియమించుకోవాలి. ఇది మన ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష పదవి చేపట్టిన నాటి నుంచి అక్రమ వలసలను ఏమాత్రం సహించబోమని చెబుతున్న ట్రంప్ నుంచి ఇలాంటి ప్రకటన రావడం గమనార్హం. టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ వంటి కీలక రంగాల్లో విదేశీ నిపుణుల పాత్ర అమెరికా అభివృద్ధిలో ఎంతో కీలకం. అయితే, తన కఠిన వైఖరి ఆర్థికంగా నష్టం చేకూరుస్తుందన్న ఆందోళనతోనే ట్రంప్ ఈ కొత్త ప్రకటన చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు.



## ఆర్ఆర్ఆర్ కోసం అలైన్‌మెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిన మారుస్తోంది

### :::మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్ సెప్టెంబర్ 15 : ఆర్ఆర్ఆర్ కోసం అలైన్ మెంట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిన మారుస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. రైతులు భూములు కోల్పోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ మీడియాతో మాట్లాడుతూ.. అలైన్ మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొట్టడం దుర్మార్గమని, కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి సొంత భూములకు మేలు కలిగేలా అలైన్ మెంట్ మార్చడం దుర్మార్గం అని మండిపడ్డారు. అలైన్ మెంట్ మార్పుతో కేంద్రం ఆర్ఆర్ఆర్ ను తిరస్కరించే పరిస్థితి ఏర్పడిందని, సమస్య పరిష్కరించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హరీశ్ రావు సవాల్ విసిరారు.

# విబేధాలు సహజం



ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం, వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగుతున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# ఆరోగ్య శ్రీ ఆస్పత్రుల బంద్

అవకాశం ఉది. అదే సమయంలో ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రులు మంగళవారం నుంచి సేవలను ఆపేస్తామని ప్రకటించింది. ప్రభుత్వం రూ. 1400 కోట్ల వరకూ బకాయి ఉందని .. వాటిని చెల్లించకపోవడం, ప్యాకేజీ రేట్లు రివైజ్ చేయకపోవడం, MoUలు మార్చకపోవడం వల్ల ఆస్పత్రులకు సమస్యలు వస్తున్నాయి. . చిన్న, మధ్యస్థ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ రోగులపై 75-85 శాతం ఆధారపడి ఉంటాయి, డబ్బులు రాకపోతే మూసివేయాల్సి వస్తుందని అంటున్నారు. అటు కాలేజీలు సమ్మెలోకి వెళ్లాయి.. ఇటు ఆరోగ్యశ్రీ బకాయిల కోసం ఆస్పత్రులూ అదే దారిలో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించడం తెలంగాణ ప్రభుత్వానికి అత్యవసరంగా మారింది. ఈ రెండు సమస్యలు సామాన్య ప్రజలను ప్రభావితం చేసేవే. సాధారణంగా ప్రభుత్వాలు.. ఈ రంగాల్లో ప్రభుత్వం తరపున ప్రజలకు ఉచిత సేవలు అందిస్తున్న అంశంలో కొన్ని బకాయిలు ఉంటూనే ఉంటాయి. ఎప్పటికప్పుడు ఎంతో కొంత చెల్లిస్తూ ఉంటాయి ప్రభుత్వాలు. అవి కూడా చెల్లించకపోవడం.. బకాయిలు పెరిగిపోతూడంటంతో.. ఆయా కాలేజీలు, ఆస్పత్రుల నిర్వహణ కూడా రిస్క్ లో పడుతోంది. అందుకే సమ్మె ఆలోచనలు చేస్తున్నారు.

# నవంబర్‌లో లోకల్ బాడీ ఎన్నికలు

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌తో పాటు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందనే అభిప్రాయం ఉంది. అక్టోబర్ 2న దసరా తర్వాత వెంటనే జూబ్లీ హిల్స్‌లో తన ప్రచారాన్ని ముమ్మరం చేయాలని పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది. జూబ్లీ హిల్స్‌లో విజయం సాధించడానికి అన్ని వనరులను ఉపయోగించాలని కాంగ్రెస్ అనుకుంటోంది. బీఆర్ఎస్ నుంచి కైవసం చేసుకున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలాగా విజయాన్ని పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించి బీఆర్ఎస్ నుంచి సీటును కైవసం చేసుకోవడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బలంగా ఎన్నికలకు వెళ్లొచ్చని హస్తం పార్టీ భావిస్తోంది. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో ప్రభావం పడుతుందని ప్లాన్ వేస్తోంది.

# సునీతమ్మకే టిక్కెట్

ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,04,288 మంది పురుషులు కాగా . 1,88,356 మంది మహిళలు ఉన్నారు. ఈ ముసాయి జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే సెప్టెంబర్ 17 వరకు అప్లికేషన్లు ఇవ్వొచ్చని సూచించింది. ఇక మార్పులు చేర్పులు మాత్రమే కాకుండా కొత్తగా ఓటు నమోదు కూడా చేసుకునే వీలు ఉందని ఈసీ తెలిపింది. వచ్చిన అభ్యంతరాలను సెప్టెంబర్ 29వ తేదీ వరకు పరిశీలిస్తారు. సెప్టెంబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఉపఎన్నిక కోసం 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జూల అండాలు, యార్లగడ్డ స్వరూప రాణి, అలియాబాద్ ప్రమీల గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..

అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

### రూ.1 కోటి తో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ హిల్స్ కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 93లక్షల తో సీసీ రోడ్లు 7లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ హిల్స్ 40 ఫీట్ రోడ్డు నుండి హనుమాన్ దేవాలయం వరకు 65 లక్షలతో తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఈ రాజ్ కుమార్,దుర్గం నవీన్ యాదవ్,గోవింద్ కుమార్ స్వామి,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్ల ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్,ఎం సుధాకర్ రెడ్డి,టి విజయ సింగ్,ఈ మహేందర్ టి శ్రీనివాస్ రెడ్డి,ఏ రవి , జి కొమురయ్య,వెంకటేష్ గౌడ్ ఏ బిక్షపతి,ఏ రాజు,ఎండి హుస్సేన్,పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన ఎండిన భారీ వృక్షం!

### భయాందోళనలో వాహనదారులు పాదాచరులు




వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 15 మేడిపల్లి : మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ తులిప్స్ గ్రాండ్ హోటల్ ఎదురుగా చెంగిచెర్ల ప్రధాన రహదారి రోడ్డుకు అనుకోని ఎండిన భారీ వృక్షంతో ప్రమాదం పొంచి ఉంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్ అయినాక నిత్యం ఈ రోడ్డుపై వేలాది మంది వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న గాలి, దుమారంతో కూడిన భారీ వర్షాలకు ఎండిన వృక్షం ఏ సమయంలో కూలుతుందో లేక వృక్షంపై కొమ్మలు ఎప్పుడు విరిగిపడతాయో అని తెలియని పరిస్థితి నెలకొంది. దీనితో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లే పాదాచారులు వచ్చి పోయే వాహనదారులు రోడ్డుపై వాహనంలో ప్రయాణిస్తున్న క్రమంలో భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరగకముందే తక్షణమే స్పందించి అట్టి ఎండిన భారీ వృక్షాన్ని తొలగించాలని మున్సిపల్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## మిలాద్ ఉన్ నబి వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ఫేజ్-1 డబుల్ బెడ్రూం ప్రాంగణంలో ఘనంగా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి .నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసౌహార్ద్రం, శాంతి, సోదరభావం, త్యాగం వంటి విలువలను ప్రతిబింబించే మిలాద్-ఉన్-నబీ వేడుకలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి రెడ్డి,బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు సాయి చరణ్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు,డబుల్ బెడ్రూం సెక్టార్ ఇన్చార్జిలు,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రామంతాపూర్ వైష్ణవి ఓలంపియాడ్ పాఠశాలలో హిందీ' దినోత్సవ వేడుకలు....

రామంతపూర్లోని వైష్ణవి ఓలంపియాండ్ పాఠశాలలో హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రచయిత మరియు రచయిత్రి కవి, కథకుల వేషాధారణలో పాల్గొని కార్యక్రమానికి మరింత అందాన్ని చేకూర్చారు. పాఠశాల ఛైర్మన్ మహమ్మద్ కబీర్ తన ప్రసంగంలో హిందీ భాష యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ మన దేశంలోని అన్నీ రాష్ట్రాల ప్రజలు ఐక్యత్వకు తోడ్పడుతుంది అని చెప్పడం జరిగింది. ఈ 6. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి లింగారెడ్డి మరియు అ(మీన్, పావని, సునంద, షిరీన్, సంతోషి హిందీ ఉపాధ్యాయురాలతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం .జరిగింది




## 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కి వినతిపత్రం సమర్పించినా కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ వినతిపత్రం సమర్పించి ఈ సమస్యలను త్వరగా చేసి ప్రజల యొక్క సమస్యలను తీర్చాలని తెలియజేయడం జరిగినది సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో సమస్యలను తీరుస్తామని చెప్పి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ కాపాడాలని డిమాండ్ చేస్తూ భాగ్యరథి, డిగ్రీ కాలేజీ రాయల్ కాలేజీల బంద్




కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15( వాయిస్ టుడే): ఇంజినీర్స్ డేను తెలంగాణ విద్యా వ్యవస్థలో బ్లాక్ డే గా గుర్తిస్తూ మా భాగ్యరథి డిగ్రీ కాలేజీ మరియు రాయల్ డిగ్రీ కాలేజీ, చింతల్ మూసివేయబడ్డాయి. మహానీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూలమాలలు సమర్పించి నివాళులర్పించిన అనంతరం, FATHI పిలుపు మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై నిరవధిక సమ్మెకు మేము మద్దతు ప్రకటించాము.

**కాలేజీలకు ఎదురవుతున్న ప్రధాన సమస్యలు:**

1. ?1,200 కోట్లు ఇప్పటికే ఆమోదించబడినా విడుదల కాకపోవడం.
2. గత నాలుగు సంవత్సరాల పెండింగ్ బకాయిలు ఇప్పటికీ చెల్లించకపోవడం.
3. అధ్యాపకులు, సిబ్బంది వేతనాలు అనేక నెలలుగా బకాయిగా ఉండటంతో, వారి కుటుంబాలు ప్రాథమిక అవసరాలు తీరించలేని దుస్థితి.
4. పాఠశాలలు, కళాశాలలు దసరా పండుగ సీజన్‌లో మూసివేయడం వలన విద్యార్థుల విద్యా కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతినడం.
5. ఆర్థిక సమస్యల కారణంగా అకాడమిక్ కార్యకలాపాలు ఆగిపోవడం, బోధనా వాతావరణం స్తంభించిపోవడం.
6. ప్రస్తుత పరిస్థితులు మానవతా సంక్షోభంగా మారడం %-% విద్యార్థులు, సిబ్బంది, మేనేజ్‌మెంట్ అంతా ఇబ్బందుల్లో పడటం.
7. ప్రభుత్వము నుండి స్పష్టమైన చర్యలు లేకపోవడం, కేవలం సమావేశాలు, హామీలతో కాలం గడిపేయడం.

**మా డిమాండ్లు:**

తక్షణం బడ్జెట్ కేటాయింపులో ఉన్న మొత్తాలను విడుదల చేయాలి.

అన్ని పెండింగ్ బకాయిలను 2025 డిసెంబర్ 31లోగా క్లియర్ చేయాలి.

కొత్త రీయింబర్స్‌మెంట్ విధానంపై స్పష్టతనిచ్చే GO (ప్రభుత్వ ఉత్తర్వు) విడుదల చేయాలి.

2025%-%26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 2026 మార్చి 31లోగా చెల్లించాలి. ఈ కార్యక్రమంలో మా డైరెక్టర్లు నల్ల జై శంకర్ గౌడ్ రమేష్ బాబు అలాగే రెండు కళాశాలల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాల సంఘం నాయకులు రాహుల్

నాచారం (వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబుని కలిసి తెలంగాణ లో రోస్టర్ పాయింట్లలో మాలలకు జరుగుతున్న నష్టం, ఎస్సి వర్గీకరణ లో ఇంకా రెండు శాతం రావాలని మంత్రి కి వివరించడం తో పాటు మంత్రి వర్గంలో చర్చించి త్వరితగతినా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.



## బోడుప్పల్ కు అందించిన సేవలు అభినందనీయం

### మున్సిపల్ కమిషనర్ - ఎ. శైలజ

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 15 బోడుప్పల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ రెవెన్యూ పాలన నిమిత్తం బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు విధులు నిర్వహిస్తున్న ఎ.రవి కుమార్, ఎమ్.వనిత, ఎమ్.కమలాకర్ బదిలీ పై వెళ్లడం జరిగినదది.ఈ సందర్బంగా కమీషనర్ వారిని శాలువ మరియు మెమెంటో తో సత్కరించడం జరిగినది.ఈ సందర్భముగా కమీషనర్ మాట్లాడుతూ, బోడుప్పల్ కు అందించిన సేవలకు గాను వారిని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామ్ సుందర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, అసిస్టెంట్ ఇంజనీరు రాకేష్, మేనేజర్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, అకౌంట్స్ అధికారి లక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి కావ్య,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంగీత, వార్డ్ ఆఫీసర్స్, స్టాఫ్ పాల్గొని వారికి అభినందనలు తెలిపి వీడ్కోలు చెప్పడం జరిగింది.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసిన నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ 13వ బ్లాక్ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే): నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ 13వ-బ్లాక్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ ముదిరాజ్, నూతన సంక్షేమ సంఘం సభ్యులు, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ 13వ బ్లాక్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ ముదిరాజ్, మరియు వారి కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సంక్షేమం సంఘం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పనిచేసినప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ 13వ బ్లాక్ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం వైస్ ప్రెసిడెంట్ శేఖర్, జనరల్ సెక్రెటరీ కాంతారెడ్డి, ట్రెజరర్ సందీప్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రావుఫ్, సభ్యులు రమేష్,మొహమ్మద్ యూనిస్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్15(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 125 డివిజన్ దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ బి.ఆర్.ఎస్ పార్టీ జగన్ నాథ్, పి శ్రీనివాస్, ఏ . సత్యనారాయణ , ఎస్ ప్రసాద్, నాగరాజు, విజయ్. జి , డి. ఆనంద్ నాయకులు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్బంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు.

## ప్రజలు పిర్యాదులు ఇచ్చి అలసిపోవాలి, కానీ అధికారులు సమస్యలను పరిష్కరించరు.

**మున్సిపల్ అధికారుల ఘోరమైనా నిర్లక్ష్యం.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే): గత నెల రోజులుగా కురిసిన వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిని గుంతలు ఏర్పడ్డయని గత వారం ప్రజవానిలో పిర్యాదు చేస్తే నేటికీ వారం రోజులు అయిపోయినప్పటికి ఇంత వరకు కనీసం ఒక గుంతను కూడా పుడ్చకపోవడం అధికారుల నిర్లక్ష్యం కండ్లకు కనిపిస్తుందని, అసలు డిప్యూటీ కమీషనర్ అటు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, అక్రమ నిర్మాణాలను అడ్డుకోకుండా ఏమి పనిచేస్తున్నారో తెలియట్లేదని, డిప్యూటీ కమీషనర్ ప్రజావానిలో ఒక్కరే కనిపిస్తారు కానీ ఇతర అధికారులు తమకు లెక్కేలేదని ఉన్నట్లు కనిపిస్తున్నదని,ఇప్పటికైన డిప్యూటీ కమీషనర్ సమస్యలు పరిష్కరించకపోతే బుధవారం నాడు వచ్చి కొబ్బరికాయలు కొట్టి నిరసన చేస్తామని హెచ్చరించారు.



## యాత్రదానం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : నిరుపేదలకు, అనాధలకు, నిరాశ్రయుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించిన యాత్ర దానం పోస్టర్ ను పటాన్చెరు ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సోమవారం పటాన్చెరు లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలకు వెళ్లాలని ఉన్న ఆర్థిక స్తోమత లేని అనాధలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను పంపించేలా ఎవరైనా దాతలు ముందుకు వస్తే యాత్ర దానం కార్యక్రమం ద్వారా బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, నిరాశ్రయులను సైతం వివిధ పుణ్యక్షేత్రాలకు పంపించేందుకు సొంత నిధులు ఖర్చు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించి వివరాలు అందిస్తామని అధికారులకు తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు, దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఇఎల్ డిపో మేనేజర్ సుధా, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## గీతంలో ఇంజనీర్స్ డే వేడుకలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కోగన్, గిట్ హబ్ కమ్యూనిటీ, ఇన్నోవేషన్ సెంటర్, కాడ్ ఏఐ విద్యార్థి విభాగాలు (క్లబ్ లు) సోమవారం ఇంజనీర్స్ డే వేడుకలను సంయుక్తంగా నిర్వహించాయి. అభ్యాసం, ఆవిష్కరణ, వినోదాల మేలు కలయిగా సాగిన ఈ ఉత్సవాలను వర్ధమాన ఇంజనీర్లను ప్రేరేపించేలా నిర్వహించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు పుష్పగుచ్ఛాలు సమర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ వేడుకలలో భాగంగా, ఆయా క్లబ్ లు ఇంజనీర్స్ ఎక్స్ పోను నిర్వహించి, గీతం హైదరాబాదు ప్రాంగణంలోని విద్యార్థుల నుంచి వినూత్న ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను విజయవంతంగా ప్రదర్శించారు. అధునాతన సాంకేతికతలను తెలుసుకోవడానికి, విద్యార్థి ఆవిష్కర్తలతో సంభాషించడానికి, వారి చాతుర్యం నుంచి ప్రేరణ పొందేందుకు ఈ ఎక్స్ పో ఒక వేదికను అందించింది. ఈ వేడుకలలో భాగంగా, ఎల్ఎస్ఈజీలో లీడ్ ఇంజనీర్ ఖాజా మొయినుద్దీన్ మొహమ్మద్ 'క్యాంపస్ నుంచి కార్పొరేట్ వరకు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆయన ప్రసంగంలో, కార్యాలయ సంసిద్ధత, కెరీర్ వృద్ధి, కళాశాల జీవితం నుంచి కార్పొరేట్ ప్రపంచానికి విజయవంతంగా మారడంపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆయన వ్యక్తిగత ప్రయాణం నుంచి కొన్నింటిని వివరిస్తూ, విద్యార్థులను ప్రేరేపించారు. ముఖ్యంగా అనుకూలత, నిరంతర అభ్యాసం, పట్టుదల యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఈ వేడుకలు ఇంజనీర్ల వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడానికి, సహకరించడానికి, భవిష్యత్ వృత్తిపరమైన సవాళ్లకు సిద్ధం కావడానికి ప్రోత్సహించాయి.

# వికలాంగుల తహసీల్దార్ ఆఫీస్ ముట్టడి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మంద కృష్ణ మాదిగ వ్యవస్థాపక అధ్యక్షులు ఆదేశాల మేరకు పెన్షన్ లు పెంచాలని డిమాండ్ తో... పటాన్ చేరు పట్టణంలో MRPS, Vhps, సీపీహెప్స్, ఆధ్వర్యంలో తలపెట్టిన (MRO) తహసీల్దార్ ఆఫీస్ ముట్టడి, కార్యక్రమం లో భాగంగా వికలాంగుల కు 4016/నుండి 6016కు, వృద్దులకు 2016నుండి 4016/కు, వితంతులకు 2016నుండి 4016కు, ఒంటరి మహిళకు, నేత, గీత, వారికి 2016నుండి 4016కు పెన్షన్ పెంచాలని డిమాండ్ తో ఈ రోజు పటాన్చెరు MRO ఆఫీస్ వద్ద కు ర్యాలీ గా MRPS, VHPS నాయకులు వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించి, తహసీల్దార్‌కి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో VHPS, TMDA రాష్ట్ర నాయకులు మాడపాటి రవి కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు గడుస్తున్న కాని పెన్షన్ పెంపు గురుంచి అడిగే నాధుడు లేడు, ప్రశ్నించే ప్రతిపక్షం లేదు, వామపక్ష పార్టీలు లేవు, వికలాంగుల ఆత్మ బందు, వృద్దులకు పెద్దకొడుకు, వితంతులకు పెద్ద అన్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారు చలించి, గత 3నెలలు గా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గం సదస్సు లు నిర్వహించడం జరిగింది. అదేవిదంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై వత్తిడి చేయడం జరిగింది తెలిపారు,

అదే విదంగా పటాన్చెరు %మీ్రా% నియోజకవర్గం ఇంచార్జి, ఫొటోల్ల వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ దివ్యంగు లు ఒకొక్కరు రాలిపోతున్నారు అని పెన్షన్ లు రాక %వీ=ా% ఆఫీస్ ల చుట్టు తిరుగుతున్నా రని తెలిపారు ఎలక్షన్ లలో ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని తిలిపారు. ఈ కార్యక్రమం లో %ఎష్ట్రజూం% నాయకులు కంచి గారి మహేష్ యువ చైతన్య సంగమ్ అధ్యక్షులు ఇస్నాపూర్, %ని%. నాగరాజు గౌడ్, %ఎ౧%. షేక్ %జష్ట్రజూం% నాయకులు, సురేందర్ రావు (%జూాన్రూా%) నాయకులు, %ఎ%. లక్ష్మయ్య, క్యాసరం నటరాజ్ %వీ=ాూా% జిల్లా ఉపాధ్యక్షులు, బండ రాజు %వీ=ాూా% జిల్లా నాయకులు, కొంగరి కృష్ణ నియోజకవర్గం కో -ఇంచార్జి, తొంట హరీష్ %వీ=ాూా% మండల్ ప్రసిడెంట్,, పటాన్చెరు రాజు %ఎతీజూం% మండల్ నాయకులు కడిగాళ్ల భాస్కర్ పటాన్చెరు మీడియా ఇంచార్జి. బండ కృష్ణ %ఎతీజూం% ఇస్నాపూర్ నాయకులు, మణిరత్నం %జష్ట్రజూం% నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రవి నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు: పోతగాని గోపాల్ గౌడ్

నాచారం,సెప్టెంబర్15, (వాయిస్ టుడే):బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా నాచారం డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు నేనావత్ రవినాయక్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. పార్టీ సిధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారిని గుర్తించి గౌరవిస్తుందని , మున్ముందు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, రాజిరెడ్డి, హన్మంత్ బిరాధర్,యోగేశ్వర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,గంధమల్ల గోపి,వేణుగోపాల్,క్రాంతి కుమార్, మంజుల వాణి, కళావతి, లావణ్య,అరుణ తదితరులు పాల్గొన్నారు.



## 35 వ సబ్-జూనియర్ సంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

**కబడ్డీ క్రీడాకారులకు అల్పాహారం మరియు భోజనం వసతులు ఏర్పాటుచేసిన మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి.**

పటాన్ చేరు పట్టణం లో జిహెచ్ఎంసి కమ్యూనిటీ సెంటర్‌లో 35వ సబ్-జూనియర్ సంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక కార్యక్రమాన్నికార్యక్రమని సంగారెడ్డి జిల్లా కబడ్డి ఎల్లయ్య, కబడ్డీ టీం అసోసియేషన్ అధ్యక్షులు ముక్తర్ జానీ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ట్రయల్స్‌లో సుమారుగా 220మంది బాలురు, 90 మంది బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎంపికలో జిల్లాకు చెందిన ప్రతిభావంతులైన క్రీడాకారులను బాలురు 25 మంది, బాలికలు 21 మందిని ఎంపిక చేయడం జరిగింది, వారు ఈనెల 25/09/25 నుండి 28 /09/25 తేదీల వరకు నిజామాబాద్ జిల్లాలో జరుగనున్న సబ్-జూనియర్ రాష్ట్ర కబడ్డీ పోటీలలో. స్లెట్ మీద బాలురను 14 మందిని బాలికలను 14 ని సెలక్షన్ చేసి సంగారెడ్డి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు మాజీ ఎంపీపీ గురు స్వామి సంజీవరెడ్డి తనవంతుగా అల్ప హారాలు,మరియు భోజన వసతి ఏర్పాటు చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి. ముక్తార్ జానీ, చైర్మన్ కే. ఎల్లయ్య, కోశాధికారి ఎం. సుభాష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. శివయ్య, నర్సింలు, విట్టల్ యాదవ్, రాజా గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, సర్దార్, గౌతమ్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు PETలు శ్రీనివాస్ దుర్గాప్రసాద్, సంతోష్ పాల్గొన్నారు.

## మూసాపేట్ డివిజన్ ఆటో స్టాండ్ యూనియన్‌లో ఆధ్వర్యంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి సిఐ వెంకటసుబ్బారావు**



కూకట్ పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలో ఆటో స్టాండ్ యూనియన్‌లో ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి సిఐ వెంకట సుబ్బారావు, ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్, ఎస్ఐ రామకృష్ణ, ఎస్ఐ శ్రీనివాస్ బాబు, కెపిహెచ్‌బి ఎస్ఐ మల్లేష్, ఎస్ఐ మన్నెం, ఎస్ఐ కృష్ణ, మూసాపేట్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి చున్నా పాషా, ఎండి. యూసుఫ్ పాషా మరియు ఆటో యూనియన్ సభ్యులు. ఘౌస్, సమీర్, మహమ్మద్, యూసుఫ్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.



## కవిత నేతృత్వంలో జాగృతిని బలోపేతం చేస్తాం...

**ఇటలీ జాగృతి అధ్యక్షులు తానింకి కిషోర్ యాదవ్**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): రానున్న రోజుల్లో జాగృతి బలోపేతం కోసం కవిత ఇచ్చి ఆదేశాలను పాటిస్తూ జాగృతిని అన్ని విధాలుగా బలోపేతం చేస్తామని ఇటలీ జాగృతి అధ్యక్షులు తానింకి కిషోర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా కవిత తో కిషోర్ యాదవ్ భేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ జాగృతి మొదటి నుండి సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ తోపాటు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను జాగృతి ద్వారా ప్రపంచానికి కవిత పరిచయం చేసిందని కొనియాడారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలు ప్రజా చైతన్య కార్యక్రమాల రూపకల్పన చేయడంలో జాగృతికి చరిత్ర ఉందన్నారు. జాగృతి బలోపేతం కోసం ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బీసీలకు 42% రిజర్వేషన్లు తోపాటు మహిళా రిజర్వేషన్ బిల్లుకు కవిత వెంబడి నడవాలని సూచించారు.

# ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటాం....

**ఫీజు బకాయిలు విడుదల చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.: ఎమ్మెస్ఎఫ్....**

సికింద్రాబాద్, అక్టోబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కై ఇకపై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని ఎంఎస్ఎఫ్ నాయకులు స్పష్టం చేశారు. గ్రూప్ 1 పరీక్షను రద్దు చేసి, నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలొ ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సోమశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ లు మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. తక్షణమే అన్ని కోర్సులకు సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలలోని కళాశాలల్లో అన్ని కోర్సులకు సంబంధించిన దాదాపు రూ. పదివేల కోట్ల రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని దుయ్యబట్టారు. మూసీ ప్రక్షాళన, ప్రాజెక్టుల పేరుతో రూ. వేల కోట్లు కేటాయించే రేవంత్రెడ్డి తన వద్ద ఉన్న విద్యాశాఖకు సంబంధించిన పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు సంబంధించిన రీయింబర్స్మెంట్ మాత్రం చెల్లించకపోవడం దారుణమన్నారు. ఇది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలే నిరవధిక బందుకు పిలుపునిచ్చే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలకై మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంఎస్ఎఫ్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని చెప్పారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. గ్రూప్ 1 మెయిన్స్ నిర్వహించకుండా నోటిఫికేషన్



పూర్తిగా రద్దు చేసి, కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లో తీవ్రమైన ఇబ్బందులను విద్యార్థులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. విద్యార్థులను సరిపడా వసతిగృహాలు లేకపోవడంతో తొంభై శాతానికి పైగా అద్దె భవనాలలోనే హాస్టల్ను నడిపిస్తున్నారని వివరించారు. వసతులు లేక అగమ్యగోచరంగా హాస్టళ్ల పరిస్థితి ఉన్నదని, తక్షణమే హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇటీవల ఓయూ కు వచ్చిన సందర్భంగా అనేక ప్రగల్భాలు పలికినప్పటికీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను మాత్రం విడుదల చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. డిసెంబర్లో రేవంత్ ఓయూ పర్యటనకు వస్తే విద్యార్థి లోకమే ఆయనను అడ్డుకుంటుందని హెచ్చరించారు. కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులను ఫీజుల కారణంగా సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిలిపివేయడం కుదరదని హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు, టెక్నికల్ ఎడ్యుకేషన్ నుంచి ఉన్నత విద్యామండలి వరకు నిబంధనలు ఉన్నా కళాశాలల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని అన్నారు.

# నాళాల ఆక్రమణల వల్లే వరదలు, ప్రమాద ఘటనలు

### శాశ్వత పరిష్కారం దిశగా జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడతా....

### హైడ్రా కమిషనర్ రంగనాథ్....

### కొనసాగుతున్న గాలింపు చర్యలు...



సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): నాళాల ఆక్రమణల వల్లే వరదల సమయంలో ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, వరద నీరు ఇళ్లలోకి చేరి పేద ప్రజలు నష్టపోతున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఆదివారం కురిసిన వర్షానికి ముషీరాబాద్, వినోభానగర్ కాలనీలో నాలలో పడి గల్లంతైన యువకుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సోమవారం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్, ముషీరాబాద్ సర్కిల్ డి ఎం సి రామానుజన్ రెడ్డి, పలువురు అధికారులతో కలిసి సంఘటనా స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. ప్రమాదానికి గురైె నాలా లో పడిపోయిన యువకుడు దినేష్ (సన్నీ) ఆచూకీ కోసం తమ సిబ్బందితో ముమ్మర గాలింపు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆక్రమణల వల్లే వరదలు వచ్చి పేద ప్రజలే ఎక్కువగా నష్టపోతున్నారని వివరించారు. వరదలకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా నాల గూర్చి జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడతానని అన్నారు. నాలాల పక్కన నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### ప్రమాదానికి గురైెన కుటుంబాన్ని ఆదుకోవాలి...

### ఎమ్మెల్యే ముఠా గోపాల్...

ప్రమాదానికి గురైన యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పరిస్థితి సాధారణ స్థితికి చేరేవరకు ప్రజల వెంటే ఉంటానని అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు.

### ఇదేనాలలో నలుగురు చనిపోయారు...

### పలువురు బస్తీవాసుల ఆగ్రహం...

గత పది సంవత్సరాలుగా ఇదేనాలలో నలుగురు కొట్టుకుపోయి చనిపోయారని, ప్రభుత్వ అధికారులు, నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రమాదానికి గురైెన సన్ని నీ ఇంకెప్పుడు గుర్తిస్తారని స్థానికులు మండిపడ్డారు. గల్లంతైన యువకుడి సోదరి హరిత మాట్లాడుతూ నాళాల్లో కొట్టుకుపోయిన తన తమ్ముడిని తొందరగా గుర్తించాలని రోధిస్తూ అధికారులను వేడుకున్నారు. భారీ వర్షాల కారణంగా పలు ఇళ్లలోకి వరద నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను సందర్శించిన బిఆర్ఎస్ యువ నాయకులు ముఠా జయసింహ ఆ కుటుంబాలకు ఆహారం, కిరాణా సరుకులు పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ నవీన్ సుప్రియ గౌడ్, బిజెపి, బి, సిపిఎం నాయకులు సంఘటన స్థలాన్ని సందర్శించి విచారం వ్యక్తం చేశారు.



## నమ్మకాన్ని వమ్ము చేయను: వారణాసి శివవర్మ

### బి జె హెచ్ పి ఎఫ్, వై ఎఫ్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా వారణాసి శివవర్మ నియామకం..

సికింద్రాబాద్, సెప్టెంబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి): బి జె హెచ్ పి ఎస్, బేడ బుడగ జంగం జేఏసీ ఆధ్వర్యంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా జనగాం నియోజకవర్గం స్టేషన్ ఘన్పూర్ మండల, గ్రామ పరిధికి చెందిన వారణాసి శివవర్మ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా సుందర విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమురయ్య హాల్లో నియామక పత్రం అందజేసారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బేడ బుడగ జంగాల కుల సేవ, వారణాసి శివవర్మ చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం యూత్ ఫెడరేషన్ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా వారణాసి శివవర్మ మాట్లాడుతూ తనను రాష్ట్ర యూత్ ఫెడరేషన్ అధ్యక్షులుగా నియమించినందుకు బి జె హెచ్ పి ఎస్, బేడ బుడగ జంగం జేఏసీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బేడ బుడగ జంగం కులానికి సంఘానికి పాటు పడతానన్నారు. ఈ సందర్భంగా బి జె హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గగనం మంతప్ప, జేఏసీ చైర్మన్ తూర్పాటి హనుమంతు, వ్యవస్థాపక చైర్పర్సన్ గగనం శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు గగనం శేఖర్, జేఏసీ నెంబర్స్ గగనం వెంకటస్వామి, సిరివాటి శ్రీనివాసులు, విభూతి వెంకటేష్, చల్ల బాలరాజు, తూర్పాటి శ్రీనివాసులు, గడ్డం కృష్ణ, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు దూపం అంజనేయులు, బి జె హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కుల సంఘం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి, బేడ బుడగ జంగం జాతి బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సిరివాటి మసికొండ, మిర్యాల తిరుపతి, చల్ల వెంకటేష్, తూర్పాటి చిన్నకోటయ్య, తూర్పాటి హనుమంతు, సిరువాటి రామకృష్ణ, గగనం రాజు, సిరిసాల రంగన్న, తూర్పాటి మహేష్, గగనం శివుడు, వారణాసి చందు, పస్తం యాకయ్య, పస్తం రాజు,తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్లో ఉన్న ఫీజు బకాయలను వెంటనే చెల్లించాలి

### పిడిఎస్యు (విజృంభన) ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్

సికింద్రాబాద్, అక్టోబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్యూ (విజృంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజయ్ మాట్లాడుతూ విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకువస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి 22 నెలలు గడుస్తున్నా మాటలు తప్ప చేతల్లో శూన్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. హంగూ, ఆర్భాటాలతో ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ కేవలం జీతాలు తీసుకునేందుకే పరిమితమైందని దుయ్యబట్టారు. అరకొర సలహాలతో విద్యాకమిషన్ అందజేసిన నివేదికను సైతం పట్టించుకోకుండా విద్యారంగానికి కేవలం 7.3 నిధులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు 2,878 మంది ఉండాల్సి ఉండగా, కేవలం 758 మంది ప్రొఫెసర్లతోనే వర్సిటీలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇటీవల విడుదల చేసిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్లో అధ్యాపకుల లేమితోనే జేఎన్టీయూ ర్యాంకింగ్ దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలలో ప్రొఫెసర్స్ నియామకాలు లేకపోవడం, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్సమెంట్ బకాయిల వలన ఇటు ప్రైవేటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వం మధ్య గ్రామీణ, పేద విద్యార్థులు నలిగిపోతూ, మానసిక వేదనకు గురవుత్నురని చెప్పారు. ఫీజు బకాయిలతో ఘన చరిత్ర ఉన్న నిజాం కళాశాల, కోఠి మహిళా కళాశాలల్లో సైతం సీట్లు మిగిలి పోతున్నాయన్నారు. రైతు కూలీ కుటుంబాల విద్యార్థులు ఫీజుల భారం మోయలేక ఉన్నత విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి, పేద విద్యార్థులను ప్రైవేటు కళాశాల కబంధహస్తాల నుంచి విడిపించాలని కోరారు. గురుకుల పాఠశాలలకు కనీస మౌళిక వసతులు కల్పించి, నాణ్యమైన భోజనం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ విజృంభణ నాయకులు దుర్గం దిలీప్, పవన్, దేవేందర్, సందీప్, ఇరుపబద్రం, సాయి, రాజ్కుమార్, లక్ష్మణ్, రాజేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో సేవా పక్షం కార్యక్రమాల సన్నాహక సమావేశం

### ముఖ్య అతిథిగా అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు



కూకట్పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం అసెంబ్లీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమాల సన్నహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరై మాట్లాడారు. మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలను డివిజన్ వారిగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగురవేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు 15 రోజుల పాటు బీజేపి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న "సేవాపక్షం"లో భాగంగా డివిజన్ వారిగా మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టడం, రక్తదానం, సెప్టెంబర్ 21న నెక్లెస్ రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహం నుండి నమో యువ రన్ 3%ఖ% మారథాన్ మాదకద్రవ్య రహిత దేశంగా మార్చాలన్న సంకల్పంతో రన్ ఏర్పాటు చేయడమైనదని అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలను కూడా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు రవి కుమార్, శంకర్ రెడ్డి, మహేందర్, అభిషేక్ గౌడ్, హరి ప్రసాద్, శివరంజన్, రమేష్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## నడ్డా సమక్షంలో బిజెపిలో చేరికలు

### ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన చిటికెల గోవింద్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిర్ణయాల పట్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో బీజేపీని బలోపేతం చేసేందుకు ఆర్ కృష్ణయ్య నేతృతంలో బిజెపిలో చేరానని జాతీయ బీసీ యువజన సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చిటికెల గోవింద్ తెలిపారు. ఈ మేరకు విశాఖపట్నం వచ్చిన బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, ఆర్ కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సమక్షంలో గోవింద్ బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోవింద్ ను పార్టీ కండువా కప్పి బిజెపిలోకి నడ్డా ఆహ్వానించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి బలోపేతం కోసం చేయవలసిన కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేశారు. అనంతరం చిటికెల గోవింద్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ఆయన సూచనలతో పని చేస్తూ బిజెపి పార్టీ, బీసీల అభ్యున్నతి కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ పటేల్, అరవింద్ స్వామి తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల విద్యా భవిష్యత్తో ఆటలు సరికాదు.....

### రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి...

### జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ బిగ్ డిబేట్లో ఓయూ ప్రొఫెసర్ల పిలుపు....



సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల విద్యా భవిష్యత్ తో ఆటలు సరికాదని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు కొండా నాగేశ్వర్, ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర రావు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

సోమవారం ఉస్మానియా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన బిగ్ డిబేట్ కార్యక్రమంలో వారు ముక్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించిన ఉచిత విద్య భావాన్ని పాలకవర్గ పార్టీలు అర్థం చేసుకోవాలని అన్నారు. సుమారు 15 లక్షల విద్యార్థుల జీవితాలకు ప్రత్యక్ష సంబంధం కలిగిన అంశం పై ప్రభుత్వం వేగంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ అంశంలో లోపాలు ఉంటే తగిన విచారణ చేయాలన్నారు. కానీ అంతకంటే ముందే బకాయిలను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశం పై అనేక నెలలుగా విద్యార్థి సంఘాలు పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. భారత రాజ్యాంగం విద్యార్థులకు కల్పించిన విద్యా హక్కును పాలకులు అమలు చేయడంలో విఫలం చెందితే నేపాల్ మాదిరిగా యువత కు ఆగ్రహం వస్తుందని హెచ్చరించారు. ఉచిత, నాణ్యమైన, సమాన విద్యా అందించడం ప్రభుత్వాల ప్రాథమిక కర్తవ్యం అన్నారు. కానీ విద్యా సహాయం కింద అందించే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన విద్యార్థుల సమస్యలు తీరక పోవడం విచారకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యను విద్యార్థుల కోణంలో ఆలోచించి, తక్షణమే నిధులు విడుదల చేయడం సముచితమని సూచించారు.

జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్. నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదలలో వివక్ష, నిర్లక్ష్యం వహిస్తే తెలంగాణ విద్యార్థి, పౌర సమాజ ప్రతి ఘటనకు గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా ప్రభుత్వ విశ్వ విద్యాలయ విద్యార్థులు సైతం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఉన్నాయని గుర్తు చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రణ లో చేయడంలో విఫలం చెంది ప్రభుత్వం, నేడు విద్యార్థులకు చెల్లించవలసిన నిధులు గురించి విషయంలో మాత్రం నిబంధనలు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకం మీద ఆధారపడిన విద్యార్థుల విద్యా భవిష్యత్ ను గాలిలో దీపాలుగా మార్చదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా పెండింగ్ లో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విశాల ఐక్య విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.

ఈ డిబేట్ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నేతలు లెనిన్, మాసంపల్లి అరుణ్ కుమార్, దర్శన్, నల్గొండ అంజి, వేదాంత మౌర్య, నవీన్, గణేష్, వినోద్, చాగంటి రాజేష్, లింగన్న లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ నాయకులు నవ్యశ్రీ, ఏం. వెంకటేష్, ఎస్.అంజి, దుర్గం సారయ్య, ధనుస్, కళాచారి, చాంద్ పాషా, సురేందర్,నవీన్, క్రాంతి, రంజిత్, సాయి కుమార్, మారుతి, అశోక్, చేతన్, అక్బర్, అరవింద్, తిరుమల్, లడ్డు, మల్లికార్జున్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేయాలి

**ఈ నెల 21న వేయి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో సమావేశం**



హనుమకొండ, వాయిస్ టుడే: బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పద్మాక్షి, వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకులు శంకర శాస్త్రి, గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు, వైద్య ఆరోగ్యశాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, అదే రోజున జిల్లాలోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తుకు కేటాయించాలన్నారు. అదేవిధంగా తాగునీరు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో కూడా బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరగనున్న ఆలయాల వద్ద ప్రశాంతంగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టం, టెంపరరీ టాయిలెట్స్, బ్యారికేడింగ్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, వివిధ శాఖల అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.



## కెనాల్ పనులను పునః ప్రారంబించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండా గ్రామంలో కొన్ని ఏళ్లుగా భూ సమస్యతో నిలిచిన పోయిన కెనాల్ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూ సమస్యకు పరిష్కారం చేసి పనులను ప్రారంభించారు. ఈ కెనాల్ పనులు పూర్తి అయితే అశ్వరవుపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీరు వల్ల మందనపల్లి, సాయి గూడెం కంది గడ్డ తండా టంగుటూరు శారాజిపేట కొల్లూరు గ్రామాల చెరువులు నిండుతాయి.బిక్కేరు వాగులో సాయి గూడెం చెక్ డాం వద్ద కలిసిపోతుంది దాదాపు వేల హెక్టార్ల భూములకు సాగునీరు అందుతుంది.ఈ అశ్వరావుపేట, నవాబ్ పేట రిజర్వాయర్ల నుండి వచ్చే సాగునీటి కాలువలు ఆలేరు నియోజకవర్గంలో ఆగిపోయిన కాల్వను ఇప్పటికే ప్రారంభించారు. మందనపల్లి చేరువు నిండితే చుట్టూ ఉన్న గ్రామాల రైతుల పంట పొలాలకూ సాగు నిరంధుతుందని ఈ మేరకు కెనాల్ పనులను ప్రారంభించారు.



## పోచంపల్లి బ్యాంకు ను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం రోజు పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని,రిబ్బన్ కట్ చేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం క్యాష్ కౌంటర్,సేఫ్టీ లాకర్ రూమ్ ను రిబ్బన్ కట్ చేసి చేసి బ్యాంకు సేవలను ప్రారంభించారు. అనంతరం బ్యాంకు చైర్మన్ తడక రమేష్ , వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ వైస్ చైర్మన్ సీఈవోలు మాట్లాడుతూ ఈ బ్యాంకు ముందుగా పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ప్రారంభించామని,నేడు ఇక్కడ 15వ బ్రాంచును ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ బ్యాంకు సేవలు దినదిన అభివృద్ధి చెందుతూ మరో ఏడు బ్రాంచీలను ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇవే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చాలా బ్రాంచ్లను ప్రారంభించు కోబోతున్నామని ఆయన తెలిపారు.ముఖ్యంగా ఈ బ్యాంకు సేవలను వినియోగించుకోవడానికి ఖాతాదారులు ముందుకు రావాలని వారికోసం హౌసింగ్ లోన్స్ , బంగారు ఆభరణాలపై రుణాలు , ఇండస్ట్రియల్ రుణాలు,కారు లోన్స్,వ్యాపార అభివృద్ధికై ఆర్బిఐ చట్టం ప్రకారం రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. సేవింగ్ ఖాతాదారులకు రూ. ఒక లక్ష ప్రమాద బీమా,బీమా పథకాల ద్వారా రూ. 2 లక్షల బీమా సౌకర్యం ఉంటుందని,అలాగే 444 రోజులు ఫిక్స్ డిపాజిట్ చేసిన సీనియర్ సిటిజెన్లకు 9.60 శాతం , ఇతరులకు 9.10 శాతం డిస్కౌంట్ ఇవ్వబడును. ఇప్పటివరకు 14 బ్రాంచీలకు కలుపుకొని 1 లక్ష పైన ఖాతాలు తెరగడం జరిగిందన్నారు. ఈ డిసెంబర్ కల్లా మరో ఏడు బ్రాంచ్లను ప్రారంభించుకొని 5 నుంచి 6 లక్షల వరకు ఖాతాలను తెరవబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ తడక రమేష్,వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్,డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం,ఏలే హరి శంకర్,సురెపల్లి రమేష్ , రాపోలు వేణు,గుండు కావ్య , కర్నాటి భార్గవి,కొండమడుగు ఎల్లస్వామి,బిట్టు భాస్కర్ , మక్తాల నరసింహ,సీత శ్రీనివాస్ లతో పాటు ఇతర పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటిన జాగృతి విద్యార్థులు

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ ను అందుకున్న జాగృతి కళాశాల విద్యార్థులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :- స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ఎం కామ్,బి బి ఏ, బీకాం గ్రూపులలో 4 గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటారు.ఈరోజు మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవం యూనివర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా యూనివర్సిటీ ఛాన్సలర్ విష్ణుదేవ్ వర్మ ,గవర్నర్ తెలంగాణ,ప్రొఫెసర్ బి ఎస్ మూర్తి,డైరెక్టర్ ఐఐటి హైదరాబాద్ హాజరయ్యారు. స్నాతకోత్సవంలో భాగంగా యూనివర్సిటీ టాపర్స్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం గోల్డ్ మెడల్స్ అందిస్తారు. ఇందుకుగాను జాగృతి కళాశాల నలుగురు విద్యార్థి నులుబి.హారిక ఎం కామ్, కె.భవాని బి బి ఏ-సి ఏ, ఎన్.రమ్యశ్రీ (బి బి ఏ) పి.యామిని (బీకాం- సి ఏ) లు యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించి,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## బీఎంస్ పోరాటం ఫలించింది

**బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్**

కరీంనగర్, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే):భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తునిక ఆకుపై జిఎస్టిని 18 నుంచి ఐదు శాతానికి కుదించడం హర్షణీయమని ఎట్టకేలకు బిఎంఎస్ పోరాటం ఫలించిందని అన్నారు. బీడీ పరిశ్రమపై రాష్ట్రంలో 10 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో చేతివృత్తుల పరిశ్రమగా పరిగణించాలంటూ బిఎంఎస్ తరపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని సుదీర్ఘంగా ఉద్యమించమన్నారు.రానున్న రోజుల్లో బీడీ ఉత్పత్తులపై కూడా జీఎస్టీని కుదించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయంగా కార్మికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్,జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్,మొగిలిపాలెం తిరుపతి,నక్క అరుణ్,ఆకుల తిరుపతి,దేవరనేని మహేందర్ రావు, నాగుల ఆంజనేయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు కృషి చేయాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



తొర్రూరు, సెప్టెంబర్ 15 వాయిస్ టుడే : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉషా ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ 41వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మహిళ నాయకురాలు సైనికుల పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కాంట్రాక్టర్లకు రేట్లు పెంచాలి

తొర్రూరు, సెప్టెంబర్ 16 వాయిస్ టుడే : విద్యుత్ కాంట్రాక్టర్లకు రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తొర్రూరులోని విద్యుత్ కాంట్రాక్టర్లు సోమవారం సమ్మెకు దిగారు. ఈ మేరకు విద్యుత్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బందు సైదులు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయేందర్ రెడ్డికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల రేట్లను పెంచలేదని విమర్శించారు. పెరిగిన ధరల దృష్ట్యా రేట్లను పెంచాలని, కాంట్రాక్టర్లు చేసిన పనుల బిల్లులను ప్రతి నెలా లేదా పనులు పూర్తయ్యాక వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ల అధ్యక్షుడు బొమ్మిడి సోమిరెడ్డి, కిషోర్, పనస ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే నాయిని

**అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లో కలిశారు. అక్టోబర్ 16,17,18 తేదీలలో హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 5వ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డిని నాయిని కోరారు.ఈ సందర్భంగా అథ్లెటిక్స్ కాంపిటీషన్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్ చైర్మన్ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా క్రీడా శాఖ అధికారి అశోక్, జాయింట్ సెక్రటరీ సారంగం తదితరులు ఉన్నారు.

## కొదురుపాకలో యూరియా కేంద్రం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకస్మిక తనిఖీ



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 15: జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వెల్లడించారు. బోయినపల్లి మండలం కొదురుపాక లోని రైతు వేదికలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టోకెన్ పద్ధతి, ఎరువుల పంపిణీ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు.

# సిగ్గు, శరం ఉంటే కడియం రాజీనామా చేయాలి

**రాజకీయ భవిష్యత్తు కోసమే కేసీఆర్ కు, బీఆర్ఎస్‌కు కడియం వెన్నుపోటు**

**స్టేషన్ ఘనపూర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**బీఆర్ఎస్ నేత, మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సిగ్గు, శరం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని మాజీ ఛీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం రాజయ్యను కలిసిన వినయ్ భాస్కర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు. కడియం కేవలం తన రాజకీయ ప్రయోజనాల కోసమే పార్టీ మారాడని వినయ్ భాస్కర్ విమర్శించారు. నీతి వాక్యాలు వల్లించే ఆయన అవినీతి చక్రవర్తి అని ఆరోపించారు. కూతురి రాజకీయ భవిష్యత్తు కోసమే కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. కడియం ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకుంటున్న తీరు ఊసరవెల్లిని తలపిస్తోందని ఎద్దేవా చేశారు. రాజయ్య పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆయనను హౌస్ అరెస్ట్ చేయించారని వినయ్ భాస్కర్ ఆరోపించారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ ఘనపూర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తోందని, నియంత, నిరంకుశ పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్నారని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు, త్యాగాలతోనే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం

**తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతికహక్కు బిజెపికి లేదు.**

**ఇందుర్తి ప్రాంతంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాల పునాదులపై పార్టీ నిర్మాణం జరిగింది.**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**

**చిగురుమామిడి మండలంలో సిపిఐ భారీ బైక్ ర్యాలీ. అమరులకు నివాళ్లర్పించిన సీపీఐ నేతలు.**



చిగురుమామిడి (వాయిస్ టుడే): కమ్యూనిస్టు పార్టీ నేతల ప్రాణ త్యాగాల మూలంగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల సాక్షిగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని, సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఐ చిగురుమామిడి మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ ఇందుర్తి, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లి చిగురుమామిడి, రేకొండ బొమ్మనపల్లి గ్రామాలలో జరిగింది. అమరులైన వారి స్మారక స్థూపాల వద్ద చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

ఈ సంధర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిసత్వానికి వ్యతిరేకంగా, ఆకలి మంటలు, ఆర్థనాదాలు, అణచివేతలకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం దాస్య శృంఖాలాల విముక్తి కోసం పుట్టిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని పేర్కొన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నవాబుల పరిపాలనలో కొనసాగుతున్న హైదరాబాద్ రాష్ట్రానికి (తెలంగాణకు) స్వాతంత్ర్యం రాలేదని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది కమ్యూనిస్టులు పోరాటం చేశారని, హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల, దేశ్ ముఖ్ల, రజాకార్ల చేతిలో చితికి పోతున్న ప్రజల మాన, ప్రాణాలను కాపాడుకోవడం కోసం నిజాం పరిపాలన అంతం కోసం 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుద రైతాంగ పోరాటానికి బద్ధం ఎల్లారెడ్డి, రావినారాయణరెడ్డి, మక్దుం మొయుద్దీన్ లు పిలుపునిచ్చారని వారి పిలుపుతో వేలాది గ్రామాలలో లక్షలాదిమంది సాయుధ పోరాటానికి ముందుకు వచ్చారని, అనేక గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నో సంఘాలు నిర్మించి నిజాం రజాకార్ పోలీసులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. వెట్టిచాకిరీ రద్దు చేయాలని, బానిసత్వం పోవాలని, దున్నేవాడికే భూమి వంటి నినాదాలతో అనేక కార్యక్రమాలతో ఊరువాడ ఉప్పెనలా ఉద్యమించారని గుర్తు చేశారు. వీరోచితంగా సాగిన ఆ మహత్తర పోరాటంలో 3,000 గ్రామాలు విముక్తి కాబడి, 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని, 10 లక్షల ప్రభుత్వ భూములను పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని వెంకటరెడ్డి తెలిపారు.

కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న సాయుధ పోరాటం మరింత ఉధృతమవుతున్న తరుణంలో నైజాం నవాబు ఆనాటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. బిజెపి నేతలు తెలంగాణ విమోచన దినమంటూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అది ముమ్మాటికీ తెలంగాణ విలీన దినోత్సవమేనని అన్నారు. ఇందుర్తి ప్రాంతంలో దొంగ అప్పు పత్రాలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా ముస్కురాజిరెడ్డి గునుకుల జనార్ధన్ రెడ్డి కూన ముత్తయ్య లాంటి అనేకమంది రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి అప్పు పత్రాలను తగలబెట్టిన చరిత్ర ఉందని, ఈ ప్రాంతంలో పార్టీని నిలబెట్టడంలో ఆనాటి మహానీయులు ఎంతోమంది త్యాగం చేశారని వారి త్యాగాల పునాదులపై పార్టీ నిర్మాణం నేటికి చెక్కుచెదరకుండా ఉందన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉధృతంగా సాగుతున్న తరుణంలో కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ నేతలు కీలకంగా వ్యవహరించారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన అగ్ర నేత బద్దం ఎల్లారెడ్డి తో పాటు అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి లాంటి ఎంతోమంది గొప్ప నేతలు సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించారని, ఈ ప్రాంత ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఐ శ్రేణులు కంకణ బద్దులు కావాల్సిన అవసరం ఉందని, కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్న చిగురుమామిడి మండలంలో రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరవేయడం కోసం అందరూ పనిచేయాలని, అమరులు చూపిన బాటలో నడుస్తూ జిల్లాలో

కమ్యూనిస్టు పార్టీనీ బలోపేతంచేయడం కోసం కృషి చేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, బత్తుల బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మావురపు రాజు, తేరాల సత్యనారాయణ, లంకదాసరి కల్యాణ్, బి.యుగేందర్, మండల కార్యదర్శి సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, మాజీ మండల కార్యదర్శి ఎనగందుల రాజయ్య, మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి, కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు కూన లెనిన్, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు మహమ్మద్ ఉస్మాన్ పాషా, ఇల్లందుల రాజయ్య, మంద ఎల్లయ్య, ఎలగందుల రాజు, అల్లేపు జంపయ్య, కయ్యం తిరుపతి, కాత మల్లయ్య, నీల వెంకన్న, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఈ నెల 23నుండి 25 వరకు కరీంనగర్‌లోని ముకుందా లాల్ మిశ్రా భవన్.**

**రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజినీకాంత్**




కరీంనగర్, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగింది.ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ హాజరయ్యి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 23 నుండి 25 వరకు జిల్లా కేంద్రంలో నిర్వహించుకోవడం జరుగుతుంది దీనిని జయప్రదం చేయాల్సిందిగా వారు కోరడం జరిగింది.ఈ క్లాసులకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 500 ప్రతినిధులు హాజరవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటికే స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు కళాశాల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.ప్రైవేట్ విద్యా సంస్థలు చేపట్టిన బంద్ కి ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలియజేశారు. యూనివర్సిటీలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి అని అన్నారు.చాలా కోర్సులు సెల్ఫ్ ఫైనాన్స్ విద్యార్థులకు అదనంగా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి లలో ఉంది కావున సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఒకవైపు ఇంజనీరింగ్ కళాశాలలు బంద్ కు పిలుపునివ్వడం జరిగింది డిగ్రీ కళాశాలలో కూడా బంద్ కార్యక్రమంలో పాల్గొనబోతున్నాయి వాటికి ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఒకవైపు బట్టి విక్రమార్క ఇది రెండవసారి కళాశాల యజమాన్యాలతో చర్చలు జరపడం, అయినా గాని సఫలం అవడం లేదని విద్యార్థులను మరియు కళాశాలలను పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యావ్యవస్థను కూని చేసే ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను మరియు యాజమాన్యాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్,ఉపాధ్యక్షులు వినయ్, శ్రీజ,సహాయ కార్యదర్శి బొగేశ్,గట్టు ఆకాష్,జిల్లా కమిటీ నాయకులు సురేష్,రాకేష్, సందేశ్,మానస పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనది

**ఎంపీడీవో జయశీల**





వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 15 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జయశీల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతో ఉందని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరమైందని అన్నారు. మునుముందు విద్యార్థులకు వారి సేవలను అందించి విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీడీవో జయశీల, ఎంఈఓ శ్రవణ్ కుమార్ తో పాటు పలువురు వివిధ స్థాయిలలో విశిష్ట సేవలు అందించిన 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మేమేంటో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూమయ్య, శ్రీనివాస్, ఉషారాణి, రిటైర్డ్ మాజీ ఏం ఈ వో రామరాజు,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గసికంటి శ్రీనివాస్, రాములు, ఆనందరావు, జగన్మోహన్, మల్లేశం, ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు



# ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల రవాణా కష్టాలకు చెల్లు

**కరీంనగర్ మెడికల్ కాలేజీకి బస్సును అందజేసిన కేంద్ర మంత్రి**

**మెడికల్ కాలేజీకి జనరేటర్, ఆర్వో ప్లాంట్లతోపాటు కనీస సౌకర్యాలు కల్పిస్తానని హామీ**

**మంచి భవనంలోకి మెడికల్ కాలేజీ సూచించిన కోరిన కేంద్ర మంత్రి**

కరీంనగర్,సెప్టెంబర్ 15(వాయిస్ టుడే): కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు రవాణా కష్టాలు తొలిగిపోయాయి. విద్యార్థుల కష్టాలను తొలగించేందుకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. విద్యార్థుల రవాణాకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు బస్సును అందజేశారు.ఎంపీ లాడ్స్ నిధులతోపాటు దాతల నుండి సేకరించిన నిధులతో బస్సును ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అందజేశారు.కరీంనగర్ ఎంపీ కార్యాలయం వద్ద మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో నూతన బస్సుకు కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు.విద్యార్థులతో కలిసి ఆ బస్సులో కేంద్ర మంత్రి కొద్దిదూరం ప్రయాణించారు. వాస్తవానికి కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మెడికల్ కాలేజీ విద్యార్థులుండే హాస్టళ్లు మాత్రం వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నాయి. బాలికలకు తీగలగుట్టపల్లిలో, బాలురకు సీతారాంపూర్, దుర్గమ్మగడ్డలో హాస్టళ్లు ఉండటంతో అక్కడి నుండి మెడికల్ కాలేజీకి వచ్చేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి ఇదే విషయంపై మొరపెట్టుకున్నారు. తప్పనిసరిగా మీ ఇబ్బందులను తీరుస్తానని హామీ ఇచ్చిన బండి సంజయ్ ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ లాడ్స్ తోపాటు దాతల సహకారంతో నూతన బస్సును మెడికల్ కాలేజీకి అందజేశారు.ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో ఉన్న ఇబ్బందులను స్వయంగా కేంద్ర మంత్రి సంజయ్ విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు.మంచి నీటి సమస్య ఉందని పేర్కొనగా కాలేజీ, హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని చెప్పగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆ బాధ్యత తాను తీసుకుంటానని,త్వరలోనే ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.కరెంట్ లేనప్పుడు మెడికల్ కాలేజీ చీకట్లో మగ్గుతోందని,ఇబ్బంది అవుతోందని విద్యార్థుల పేర్కొనగా అతి త్వరలోనే జనరేటర్ కొనుగోలు చేసి అందజేస్తానని ప్రకటించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణను నెలరోజుల్లో మరో మంచి భవనంలోకి మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమయ్యే వ్యయాన్ని తాను భరిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.బండి సంజయ్ ఉదారతను మెడికల్ కాలేజీ విద్యార్థులు,అధ్యాపకులు ప్రశంసిస్తున్నారు. తాము పడుతున్న కష్టాలను గుర్తించి సాయం చేసేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రికి మెడికల్ కళాశాల విద్యార్థులు క్రుతజతలు తెలియజేశారు.



# ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు

**- భక్తుల రక్షణకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు**

**- క్యూలైన్ మేనేజ్మెంట్‌పై ప్రత్యేక దృష్టి**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

వేములవాడ సెప్టెంబర్ 15 వాయిస్ టుడే): దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆలయ భద్రత, భక్తుల ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాలసిన భద్రత ఏర్పాట్లపై వివిధ శాఖల సమన్వయంతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ. వేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాన్ని పూర్తి చేసుకునుల ఏర్పాట్లు చేయాలని ఆలయాల అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణం,గోపుర ద్వారాలు, క్యూలైన్‌లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వీధులలో సీసీ కెమెరాలను విస్తృతంగా అమర్చాలన్నారు.భక్తులు క్యూలైన్‌లలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తూ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ప్రధాన రహదారుల్లో

డైవర్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు.పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బంది నియమించి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రి రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అదునపు ఎస్పీ చంద్రయ్య , ఆలయ ఈవో ఎల్ రమాదేవి, ఆలయ ఉద్యోగులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులను పరిశీలించిన ఈవో**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ అభివృద్ధికి నోచుకుంటున్న తరుణం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రాజన్న అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో దర్శన సౌకర్యం అందించాలనే సంకల్పంతో సాగుతున్న అభివృద్ధి పనులను ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్. రమాదేవి ప్రత్యక్షంగా పరిశీలించారు. భీమేశ్వరాలయం, విఐపి రోడ్డు, భీమేశ్వర సదన్, శంకర మఠం, వేద పాఠశాల వంటి పలు ప్రదేశాలను సందర్శించి పనుల పురోగతి గురించి ఆరా తీశారు. వీరి వెంట ఆలయ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 16 సెప్టెంబరు 2025



## నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు రూ. 1 కోటి 11 లక్షలతో పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే)కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొత్తము రూ. 1 కోటి 11 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మూసా పేట డివిజన్ పరిధిలోని నీటి సంపు ఏర్పాటు అండ్ ప్లంబింగ్ వర్క్ యు.పి.హెచ్. సి దవాఖాన పిఆర్ నగర్ వీకర్ సెక్షన్ రూ.10 – లక్షలు, అవంతి నగర్ తోట కమ్యూనిటీ హాల్ షెడ్ ఏర్పాటు రూ. 20 లక్షలు, లేయింగ్ ఆఫ్ సిసి రోడ్డు పలుచోట్ల కబీర్ నగర్ , బబ్బూ గూడ 20 లక్షలు (బండల గల్లీ), కబీర్ నగర్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు రూ.26 లక్షలు, లేయింగ్ ఆఫ్ సిసి రోడ్డు స్నేహపురి కాలనీ మోతి నగర్ (చౌరస్తా) రూ.20 లక్షలు, బీఎస్పీ కాలనీ పార్కులో ప్లే ప్లే (పరికరాలు) జిమ్ పరికరాలు ఏర్పాటు అదేవిధంగా హ్యాయిలెట్స్ మరమ్మత్తుల పనులు రూ.15 లక్షలు మంజూరైయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ , అంబటి శ్రీనివాస్, తిరుపతి, సత్యం, అధికారులు రమేష్, స్రవంతి , రాధా కృష్ణ , కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## కరపత్రం ఆవిష్కరణ

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ఇప్పకాడ శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రులలో జరపబడే కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు అధ్యక్షులు బేతి లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు నేతుల మహేష్ ,పల్లికొండ రాజ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి యాచమనేని సంతోష్ రావు కోశాధికారి కనికరపు రాజేష్ కార్యవర్గ సభ్యులు కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ మండలంలోని మైతాపూర్ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన ఓటు పద్ధతి ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజనాల మధు కుమార్, ఉపాధ్యక్షుడిగా వంగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శివనీతి అమరేందర్,కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి,సహాయ కార్యదర్శిగా దేశవేణి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వివిధ కుల సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.



## హిందీ అందరూ నేర్చికోవాలి

రాయికల్( వాయిస్ టుడే): జాతీయ భాషను ప్రతి ఒక్కరు నేర్చుకొని మాట్లాడాలని ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి సూచించారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం హిందీ దివాస్ నిర్వహించారు.విద్యార్థులకు ఉపన్యాసం పోటీలు పెట్టారు. హిందీ గీతాలు పాడిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్య ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వేముల మధు, కల్వకోట కార్తీక్,సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.



## ఫోటో ఎక్స్ పో పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ సెప్టెంబర్ 15 వాయిస్ టుడే ప్రతినిధి: హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో ఈనెల 19 , 20, 21 తేదీలలో నిర్వహించనున్న ఫోటో ఎక్స్ పో వాల్ పోస్టర్లను రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తన నివాసంలో ఆవిష్కరించారు. ఫోటోగ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగపడే ఎక్స్ పో లో రాష్ట్ర వ్యాప్తంగా ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజ్. గౌరవ అధ్యక్షులు పాపిరెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రాజు, కార్యదర్శులు, గోవిందు, మరియు, నరసింహ, సతీష్,మహమ్మద్ అస్నుద్దీన్ , శంకర్, తిరుపతి, బి.అంబదాస్,తిరుమలేష్, మహబూబ్, అశోక్, కృష్ణయ్య, తిరుపతి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు

**“ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ హుస్నాబాద్” విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, హుస్నాబాద్ షీటీమ్ బృందం**



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 16 నిధి హుస్నాబాద్ ప్రతినిధి హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు చట్టాలు మరియు మహిళల రక్షణకు సంబంధించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ

అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి. ఏదైనా సమస్య ఉంటే మౌనం వేడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి. సమస్య ఏది ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలి.

హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుంది. ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలి, సమయము దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్ర చదువుతూ ఉండాలి, కుటుంబంలో ఒక మహిళా చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుంది. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు,

జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను గౌరవిస్తూ ఉండాలి. తలదించుకొని చదివి తలెత్తుకుని బతకాలి, సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లలో,మీకు మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురికావద్దు. అవసరం మేరకే సోషల్ మీడియాను వాడుకోవాలి, ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి, ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలి, ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము వ్యక్తిత్వం చాలా ముఖ్యం, ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలి, కుటుంబ సమస్యలను చదువుతూ ముడి పెట్టవద్దు, ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్డ్ సాధిస్తారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ బంధువులు కానీ, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ కాన్ఫిడెన్స్, సెల్ఫ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ లలిత, మరియు అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుళ్లు కృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముటపెల్లి కొత్తపేట మధ్యలో తాత్కాలిక పరమమ్మత్తుతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి



రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 15, వాయిస్ టుడే: జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలో ని మూటపెల్లి–కొత్తపేట గ్రామల మధ్య ఉన్న తాళ్ళ ఒర్రె వంతెన మొన్నటి బారీ వర్షాలకు కొట్టుకు పోవటం జరిగింది ఇట్టి వంతెన విషయమై మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వెను వెంటనే కొట్టుకు పోయిన వంతెనను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఇట్టి వంతెనకు కావాల్సిన తాత్కాలిక మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇవాల్టితో అట్టి తాత్కాలిక మరమ్మత్తు పనులు పూర్తి చేయబడి ఎప్పటిలాగే ఇట్టి రహదారి వెంబడి రాకపోకలు ప్రారంభం కావడం జరిగింది. ఇట్టి తాత్కాలిక మరమ్మత్తు పనుల నిధులకు సహకరించిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవ రెడ్డి సమస్త మూటపల్లి గ్రామ ప్రజలకు తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ వంతెన నిర్మాణం తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా ఉండే విధంగా బ్రిడ్జిని మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఏలేటి రాజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.



## పారిశుద్ధ కార్మికులకు టీ షర్టులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

### పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి గ్రంధాలయ చైర్మన్‌కే దం లింగమూర్తి

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 16 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు మార్కెట్ ఆవరణలో హుస్నాబాద్ మండలం 17 గ్రామాలకు సంబంధించిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఒకరికి.. రెండు టీషర్ట్స్ పంపిణీ చేస్తూ గ్రామాలు ఈరోజు సుందరీకరంగా ఉన్నాయి అని అంటే అది గ్రామంలో పనిచేసే పారిశుద్ధ కార్మికుల యొక్క శ్రమ ఎంతో ఉంది వారు ఉదయం 6 గంటలకు లేసి గ్రామాలలో ఉన్న దారులను ఉడుస్తూ గ్రామంలో ఉన్న డ్రైనేజీలను క్లీన్ చేస్తూ వారు గ్రామంలో ఎంతో ఎనలేని సేవ చేస్తున్న గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులకు కృతజ్ఞతలు తెలుపుతూ....

పట్టణానికి పల్లెటూర్లో పట్టుకొమ్మలు అనేదానికి నిదర్శనం ఈరోజు పని చేస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల వల్లనే అని తెలియజేస్తూ ఈరోజు హుస్నాబాద్ మండలం మొత్తం 17 గ్రామాలకు 92 టి షర్టులను పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు చిత్తారి పద్మ వల్లపూ రాజు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది.



## నిన్న అడవికి రాజైన నేడు బందిఖానాలో బలి అయిన చిరుత పులి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 15: పాలమూరు కేంద్రం సమీపంలో ఉన్న ప్రజలకు కంటి మీద నిదుర లేకుండా చేస్తున్న చిరుత పులి సోమవారం ఉదయం 9:30 ప్రాంతంలో బోనులో చిక్కింది. జిల్లా కేంద్రం సమీపంలోని తిరుమల దేవుని గుట్ట వీరన్న పేట ప్రాంతంలో గత మూడు నెలలుగా జీవనం కొనసాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. రెండు ,మూడు రోజులకు ఒకసారి బయటకు వచ్చి పెద్ద పెద్ద గుండ్ల పై నిలబడి సేద తీరేది తీరుతూ ఉండటంతో అది చూసి తిరుమల దేవుని గుట్ట సమీపంలో ఉన్న ప్రజలు భయభ్రాంతులకు ఇన్నాళ్లు గురయ్యారు. అధిక వర్షాకాలం ఉండడంతో ఇండ్ల సమీపంలోకి రావడంతో ప్రజలు ఆందోళనకు గురైన ప్రజా ఆందోళనకు గురయ్యారు పులి వచ్చినప్పుడే అక్కడి వచ్చి పరిశీలించి చర్యలు చేపడతామని దాట డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టిన ఫలితం లేకుండా పోయింది. మేకను పులికి ఆహారంగా మార్చి అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోను లోనే చిరుత చిక్కుకుంది. దీనితో జిల్లా బిక్కు బిక్కు మంటూ ప్రజలు భయం విడిచి హాయిగా సంతోషంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు సహాయంతో పులిని పట్టుకోవడానికి ప్రయత్నం సోమవారం ఫలించింది.

## జర్నలిస్టులపై అక్రమ కేసులను వ్యక్తి వేయాలి




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 15: తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో రైతుల చేత అభిప్రాయ సేకరణ చేస్తున్న టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో వెన్న సాంబశివరావు కెమెరామెన్ నాగరాజు ల పైన కొనిజర్ల పోలీసులు కేసు నమోదు చేయడానికి నిరసిస్తూ టీజేఎఫ్ అను బంధ టీ యూడబ్ల్యూజే ఆధ్వర్యం లో సోమవారం పాల్వంచ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరి గింది. తక్షణమే సాంబశివరావు, నాగరాజు లపై పెట్టిన అక్రమ కేసు లు ఎత్తివేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు చంద్ర నరసింహారావు, గుర్రం రాజేష్ లు డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావులు మాట్లాడుతూ ప్రభుత్వం కక్షపూరితంగా జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. జర్నలి స్టులకు సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, టీఎస్ యుడబ్ల్యూజే రాష్ట్ర నాయ కులు జునుమాల రమేష్, ఫెడరేషన్ జిల్లా నాయకులు వెంకట్, టి యు డబ్ల్యు జే జిల్లా కార్యదర్శి ఎండి షఫీ,టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వర రావు, సమ్మయ్య గౌడ్ లు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో తాండ్ర కృష్ణ గోవింద్, ప్రభాకర్ రెడ్డి, టీవీ 9రవి, సీమకుర్తి రామకృష్ణ, రవీంద్ర, ఆవుల కోటేష్, ప్రవీణ్, ఈశ్వర్, రాము, రాజ్ కుమార్ తాండ్ర, రాందాస్ నాయక్, దుర్గ,సురేష్, కవటం శ్రీనివాస్, చంద్ర శేఖర్, నరేష్, కొట్టి నవీన్,వీరు నాయక్, క్రాంతి, శ్యామ్, సతీష్, ఇల్లందు పాత్రికేయులు రాధా కృష్ణ, పాల్వంచ నాయకులు ఆర్ సంజీవ్ కుమార్, తోట రామకృష్ణ, తోట శ్రీనివాస రావు,అల్లాడ రమేష్, సయ్యద్ నజీ ర్, ఫణి, సంతోష్ జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలి: సిపిఎం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సోమవారం సిపిఎం బృందం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి అనంతరం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతు గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మత్తులు చేసి అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని మండల కార్యదర్శి హుస్సేన్ అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలందరికీ పూర్తి చేసి ఇవ్వకపోవడం బాధాకరం .గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్మాణంలో కాంట్రాక్టర్లు మారిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాలే దాని కంపచట్లతో శిధిలమయ్యే పరిస్థితి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల బతుకులు మారతాయని ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని ప్రజలు అనుకున్నారు సీతారాంపురంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇవ్వాలి లేకుంటే.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తాం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తాం ప్రజలను అంటిపెట్టుకొని ప్రజా ల ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యతకు సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతిలో వ్యవహరిస్తుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగ సమస్యని పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు డబల్ బెడ్రూం ఇల్లు కట్టివ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు చందాల .భిక్షం బండి. గోపి షేక్. ఖాసిం ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలు భాస్కర్, సరిత, లచ్చయ్య, మహేష్, సాయి ,దుర్గమ్మ, ప్రశాంత్ ,మల్లమ్మ , మార్త, సైదులు ,కార్తీక్ ,ఏసు, వెంకటేష్ ,యాదమ్మ ,సరోజన, బజార్ ,ఎల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు



## నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు మూసివేత తగ్గిన వరద ప్రవాహం

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 15 వాయిస్ టుడే ప్రతినిధి : నాగార్జునసాగర్ డ్యాం కు ఎగువ నుండి వరద ప్రవాహం తగ్గడంతో బుధవారము నాగార్జునసాగర్ డ్యాం 26 క్రస్ట్ గేట్లను అధికారులు మూసివేశారు,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 58,597, క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్,కుడి,ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నాయి.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం 587.70 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.9222,టీఎంసీల నీటి నిల్వ ఉంది,కుడి కాల్వ ద్వారా 9,500,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 4,949,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33,170, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, నీటి విడుదలవుతుంది,ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల 50,319,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవు తుంది.



## శ్రీకృష్ణాష్టమి వేడుకలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైష్ణవ సంప్రదాయం ప్రకారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం మంగళ నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వినియోగం జరిగినది. సాయంత్రం 6-00 గంటలకు దేవాలయ ఆవరణ యందు ఉట్లు కొట్టు ఉత్సవము వైభవంగా జరిగినది. అనంతరం శ్రీ స్వామి వారిని పల్లకిలో హుజూర్ నగర్ పురవీధులలో ఊరేగించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు యాదవ సోదరులు పాల్గొన్నారు.



## నూతన బిజెపి జెండా గద్దె నిర్మాణానికి కమిషనర్ వినతి

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-15 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణ ప్రభారి కడారి అశోక్ రావు సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో నూతన బీజేపీ జెండా గద్దె నిర్మాణం అనుమతి కొరకు సుల్తానాబాద్ మున్సిపాల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, ఎనగందుల సతీష్, భూసారపు సంపత్, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, కార్యదర్శి కొత్తిరెడ్డి అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## విశ్వకర్మ సామాజికస్ఫూర్తి లెజెండరీ జాతీయ పురస్కారం అవార్డు అందుకున్న జర్నలిస్ట్ చేపూరి నరసింహా చారి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): శ్రీ విరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ వారు శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం 2025ను పురస్కరించుకొని 14/9/2025 న ఆదివారం హుస్నాబాద్ నందు రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాలు లో జరిగిన శ్రీ విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన చేపూరి నరసింహ చారి జర్నలిస్టు మరియు సమాజ సేవ రంగంలో కృషి చేసినందుకు గాను విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ వారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పీఠం సిద్దిపేట పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ స్వామి మరియు గిన్నిస్ బుక్ వరల్డ్ అవార్డు గ్రహీత, బతుకమ్మ తల్లి గ్రంథకర్త డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య మరియు విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్తు చైర్మన్ పోలోజు రాజకుమార్ అయోధ్య బాల రాముడి బంగారు పాదుకలు తయారు చేసినటువంటి పిట్టంపల్లి రామలింగ చార్యులుచేతుల మీదుగా శ్రీ విశ్వకర్మ స్ఫూర్తి లెజెండరీ జాతీయ గౌరవ పురస్కారం తో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పొన్నగంటి శ్రీనివాస్ ఆచారిఅద్దంకి నాగరాజు ఆచార్య చెన్నుపల్లి శ్రీనివాస చారి తంగెళ్లపల్లి అరవిందస్వామి పోకూరి లక్ష్మణాచారి మాజోజు నరసింహ చారి నారాయణ దాసు జ్యోతి కొమరవెల్లి దేవస్థానం ఒగ్గు పూజారి ముక్క పెల్లి రాజమల్లు యాదవ్ వెంకట కృష్ణారెడ్డితదితరులు పాల్గొన్నారు.

# మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్

### మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కుట్రపూరిత వ్యవహారాలు చేస్తున్నారు: మిట్రీ శ్రీనివాస్

### కావాలనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై కుట్రపూరితమైన రాజకీయాలు చేస్తున్నారు



మల్యాల ప్రతినిధి బీ. 15 సెప్టెంబర్ , 2025: మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు చెవులమద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ... గంగాధర మండల కేంద్రానికి చెందిన బండారి శ్రీనివాస్ అను వ్యక్తి ఈనెల 12న సోషల్ మీడియాలో అసభ్యకర పదజాలాలు వాడుతూ పోస్ట్ చేసినందుకు ఫోన్ చేసిన సందర్భంలో... బండారి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ లోనే పనిచేస్తున్నావు కదా ఇలాంటి అసభ్యకర పోస్టులు ఎందుకు షేర్ చేస్తున్నావని ఫోన్లో మాట్లాడడం జరిగింది. కానీ ఆయన ఇష్టమొచ్చిన రీతిలో అసభ్య పదజాలంతో , పార్టీపై , నా పై వ్యక్తిగత దూషణకు దిగుతూ దుర్భాషలాడడం జరిగింది , ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం జరిగింది. మరుసటి రోజు చెవులమద్ది శ్రీనివాస్ (ఆర్మీ) మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కుమార్ అతనిని పిలిపించి, నన్ను కూడా పిలిపిచ్చి కౌన్సెలింగ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అతను నాకు క్షమాపణ చెప్పడంతో ఈ సమస్య అప్పటికే ముగిసింది అనుకునే లోపే... మరుసటి రోజు కరీంనగర్ లోని కల్పన బార్ లో మద్యం సేవిస్తూ, దాంతో పాటు ఎలుకల మందు తాగినట్లు నటించి ఎస్ఐ ని ఎమ్మెల్యే ని బదనం చేసే ప్రయత్నం గా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇదంతా ఇతనీ వెనుక గల మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ప్రోత్సాహంతో జరుగుతుందని ఈ సందర్భం గా ఆరోపించారు.

గత అసెంబ్లీ ఎలక్షన్లు ప్రచారంలో బి ఆర్ స్ పార్టీ లేదా అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రశ్నించినందుకు గాను దృష్టిలో పెట్టుకొని నాపై కోపంతో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కుట్ర పూరిత వ్యవహారాలు చేస్తున్నారని శ్రీనివాస్ ఆరోపించారు.

### రవి శంకర్ నువ్వు మాదిగ బిడ్డ వే కదా !

నిన్ను ఇలా ఎవరైనా తిడితే నువ్వు సహిస్తావా ? అని నిలదీశారు . ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసే అభివృద్ధి పనులను ఓర్చుకోలేకనే కుట్రపూరితమైన వ్యవహారాలు చేసుడు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , దళిత నాయకులు మ్యాక లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి , తాళ్ల హరినాథ్ , మల్యాల రమేష్ , నులుగొండ సురేష్, గడి కొప్పుల రమేష్, ముత్యాల నరసింహారెడ్డి, జంగిల్ హనుమంతు , మరాటి గంగారెడ్డి , దూడం రామాంజనేయులు, ముదాం మల్లేశం, బండి రవి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): పట్టణంలోని శాంతినికేతన్ డిగ్రీ కళాశాల యందు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (టీ.పీ.డి.పీ.యం.ఏ) పిలుపు మేరకు బ్లాక్ డే కార్యక్రమాన్ని అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులతో కలసి నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కోల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం గత 4సం.లుగా బకాయి పడిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని, స్కాలర్షిప్ పై చదువుకునే విద్యార్థులు విద్యను, ముందుకు కొనసాగించలేక ఇబ్బందులు పడుతున్నారని, కోర్సు పూర్తయిన విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, తదుపరి విద్యను కొనసాగించుట కష్ట తరంగ ఉన్నదని విద్యార్థులు వాపోతున్నారు.



## స్వర్ణకార సంఘ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు..

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 14: జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం నుండి బుధవారం వరకు విశ్వకర్మ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా స్వర్ణకార సంఘ అధ్యక్షులు వంగల మహేష్ ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు కలికోట రామబ్రహ్మం కరకమలములచే విశ్వకర్మ భగవాన్ విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని ఖాదీ హనుమాన్ ఆలయం నుండి మంగళ హారతులతో సన్నాయి. మేళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి బ్రహ్మంగారి ఆలయంలో ప్రతిష్టించారు. నేటి నుండి మూడు రోజులపాటు జరిగే విశ్వకర్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించి చివరి రోజైన సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని అన్నదానం కార్యక్రమం అనంతరం పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ కార్యవర్గం ఇరు వ్యాపార సంఘ అధ్యక్ష కార్య వర్గ సభ్యులు స్వర్ణకార మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## కలెక్టరేట్ ప్రజావాణిలో పెట్రోల్ డబ్బాలతో గంగపుత్ర సంఘ నాయకులు

### గ్రామాల్లో చెరువులు,నీటి కుంటలపై గంగపుత్రులకు మాత్రమే హక్కులు కల్పించాలి.

జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలం కొండ్రికర్ల, కొనరావుపేట గ్రామానికి చెందిన గంగపుత్రులు కలెక్టరేట్ ఆవరణ లో చెరువులు కుంటల పై హక్కులను గంగపుత్రులకు మాత్రమే కల్పించాలని ముదిరాజ్ కులస్తులకు చెరువుల పై హక్కులు కల్పించడం దారుణమని గత ప్రభుత్వ హయం నుండి మాకు అన్యాయం జరుగుతుందని ఇప్పటికీ దాదాపు 30 మందికి పైగా గంగపుత్రులు ఉండగా మమ్మల్ని కాదని ముదిరాజ్ కులస్తులకు చెరువులపై సభ్యత్వం కల్పించడం అన్యాయమని వారు వాపోయారు. ధర్నా నిర్వహిస్తూ పెట్రోల్ పోసుకోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీస్ కు పెట్రోల్ డబ్బాను లాక్కోవడంతో తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేదే లేదని నిరసనకు కూర్చున్నారు.

గంగపుత్రుల జాగా వేరే వల్లకు సభ్యత్వం కల్పించే వచ్చే నెలలో పెద్ద ఎత్తున జిల్లా ఉన్న గంగపుత్ర నాయకులందరూ కలిసి గ్రామ గ్రామ నుండి వచ్చి కలెక్టరేట్ ఆఫీసు ముత్తడిస్తామని హెస్తరించారు గంగపుత్ర నాయకుడు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లికొండ ప్రవీణ్,రజినీకాంత్, తిరుపతి,వెంకటేశ్,లక్మిపద్మ లావణ్య తార,కొండ్రికర్ల, కొనరావుపేట గ్రామానికి చెందిన గంగపుత్రులు పాల్గొన్నారు..



## రమా హాస్పిటల్ను సందర్శించిన యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) : మిర్యాలగూడ రెడ్డి కాలనీలో నూతన%ూా%గా ప్రారంభించబడిన రమా హాస్పిటల్ ను బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు . నల్లమోతు సిద్ధార్థ సందర్శించారు.. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం %డ% డాక్టర్. రమాదేవి మొదటి సారిగా ఆసుపత్రికి వచ్చినందుకు సిద్ధార్థ ను శాలువాతో సన్మానించారు. వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, వీర నాయక్, యాజమాన్యం బట్టు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు